వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 87 విశాఖపట్నం, 10 జనవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 17వ ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం

**విజయవాడ, (పీఐబీ):** మధ్య ప్రదేశ్ లోని ఇందౌర్ లో ఏర్పాటైన పదిహేడో ప్రవాసీ భారతీయ దివస్ సంబంధించి సమ్మేళనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. 'సురక్షిత్ జాయేఁ, ప్రశిక్షిత్ జాయేఁ' పేరు తో రూపొందించినటువంటి ఒక స్మారక తపాలా బిళ్ళ ను కూడా ప్రధాన మంత్రి విడుదల చేశారు. అంతేకాకుండా, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ - భారతదేశ స్వాతంత్ర్య సమరం లో ప్రవాసుల యొక్క తోడ్పాటు' ఇతివృత్తం తో మొట్టమొదటిసారి గా ఏర్పాటు చేసినటువంటి డిజిటల్ పిబిడి ఎగ్జిబిశను ను కూడా ఆయన ప్రారంభించారు.



ప్రవాసి భారతీయ దివస్ (పిబిడి) సమ్మేళనం విదేశాల లోని భారతీయుల తో సంబంధాల కోసం ఒక ముఖ్యమైన వేదిక ను అందించే మరియు ప్రవాసులు పరస్పరం ముఖాముఖి గా భేటీ అయ్యేందుకు కూడా అవకాశాన్ని కల్పించే భారత ప్రభుత్వ ఆధ్వర్యం లోని ఓ ప్రతిష్టాత్మక కార్యక్రమంగా ఉంది. "అమృత కాలం' లో భారతదేశం యొక్క ప్రగతి కి ఆధారపడదగినటువంటి భాగస్వాములు గా ప్రవాసులు' అనేది ఈ సారి పిబిడి సమావేశం యొక్క ఇతివృత్తం గా ఉంది. దాదాపు గా 70 దేశాల కు చెందిన 3,500 మంది కి పైగా ప్రవాసీ సముదాయం సభ్యులు ఈ పిబిడి సమ్మేళనాని కి వారి పేరుల ను నమోదు చేసుకొన్నారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ప్రవాసీ భారతీయ దివస్ తన వైభావాన్నంతటినీ రంగరించుకొని నాలుగు సంవత్సరాల అంతరం తరువాత తిరిగి వచ్చిందన్నారు. ఈ సమ్మేళనం లో స్వయం గా పాలుపంచుకొని మాట్లాడుతుండడం యొక్క ప్రాముఖ్యాన్ని, ఉల్లాసాన్ని గురించి ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమాని కి ప్రతి ఒక్కరిని 130 కోట్ల మంది భారతీయుల పక్షాన ఆహ్వానిస్తున్నానని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం మధ్య ప్రదేశ్ గడ్డ మీద జరుగుతోంది, మధ్య ప్రదేశ్ భారతదేశాని కి హృదయ స్థానం గా ప్రసిద్ధి చెందింది, అంతేకాదు ఆధ్యాత్మిక వాదం, ఆదివాసి సంస్కృతి, పచ్చదనం, ఇంకా నర్మద తాలూకు పవిత్ర జలాల కు ఖ్యాతి ని గాంచిన నేల కూడాను అని ఆయన వివరించారు. ఇటీవలే దేశ ప్రజల కు అంకితం చేసిన మహా కాళ్ మహా లోక్ ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, ఈ పవిత్ర ప్రదేశాన్ని సమ్మేళనాని కి విచ్చేసిన ప్రముఖులు మరియు ప్రతినిధులు సందర్శిస్తారని తాను ఆశపడుతున్నానన్నారు. ఆతిథేయి నగరం అయిన ఇందౌర్ ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "ఇందౌర్ అనేది ఒక నగరం తో పాటు గా ఒక దశ కూడా. అది ఎటువంటి దశ అంటే ఈ నగరం తన వారసత్వాన్ని పరిరక్షించుకొంటూనే కాలాని కంటే ముందు గా సాగిపోతున్నటువంటి దశ'' అని ఆయన పేర్కొన్నారు. ఇందౌర్ కు వంట కు సంబంధించి ఉన్నన ఖ్యాతి ని గురించి మరియు స్వచ్ఛత ఉద్యమం లో ఈ నగరం యొక్క కార్యసాధన ను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

భారతదేశం తన స్వాతంత్ర్యం యొక్క 75 సంవత్సరాల ను ఈ మధ్యే పూర్తి చేసుకొంది కాబట్టి ఈ ప్రవాసి భారతీయ దివస్ అనేక రకాలు గా విశిష్టమైందని ప్రధాన మంత్రి అన్నారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఇతివృత్తం గా డిజిటల్ పిబిడి ఎగ్జిబిశను ను మొట్టమొదటిసారి గా నిర్వహించడం జరుగుతున్నదని ఆయన వెల్లడిస్తూ అది వైభవోపేతమైనటువంటి కాలాన్ని మరొక్క మారు కళ్ళ కు కడుతోంది అన్నారు. రాబోయే 25 సంవత్సరాల కు సంబంధించిన అమృత కాలం యొక్క ప్రస్థానం లో ప్రవాసి భారతీయుల కు ఉన్న సార్థక పాత్ర ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, భారతదేశం యొక్క విశిష్టమైన గ్లోబల్ విజన్ ను మరియు ప్రపంచ వ్యవస్థ లో భారతదేశాని కి ఉన్న పాత్ర ను వారు పటిష్టపరచనున్నారు అని పేర్కొన్నారు.

యావత్తు ప్రపంచాన్ని ఒక వ్యక్తి యొక్క స్వంత దేశం గా భావించేటటువంటి, మరి అదే విధం గా మానవ జాతి ని తన స్వంత సోదరులు మరియు సోదరీమణులు గా తలపోసేటటువంటిది మన భారతీయ దర్శనం అని ప్రధాన మంత్రి వివరిస్తూ, మన పూర్వికులు భారతదేశం యొక్క సాంస్కృతిక విస్తరణ కు పునాదుల ను వేశారు అని చెప్పారు. వర్తమాన ప్రపంచాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, భారతీయులు (మిగతా 2లో)

## ఆర్థికాభివృద్ధికి విద్య బలమైన సాధనం



**విజయవాడ:** ఏ సమాజమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత బలమైన సాధనమని, విద్య, పేదరికం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా వెనిగండ్ల గ్రామం కౌండిన్యపురంలో సోమవారం నిర్వహించిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కౌండిన్య ఐఎఎస్ అకాడమీని గవర్నర్ ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని అర్హులైన పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఒక (మిగతా 2లో)

## సీఎం జగన్ చేతుల మీదుగా పాడి రైతులకు బోనస్ పంపిణీ



**అమరావతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతు ల మీదుగా కర్నూలు మిల్క్ యూనియన్ (విజయడైరీ) పాడి రైతులకు బోనస్ పంపిణీ చేశారు. రూ.7.20 కోట్ల బోనస్ చెక్‌ను కర్నూలు మిల్క్ యూని యన్ ఛైర్మన్ ఎస్‌వీ జగన్ మోహన్‌రెడ్డి సీఎంకు అందజేశారు.

పాడిరైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల తమ సహకార సమితి రెండేళ్లలో రూ.27 కోట్లు లాభాలు గడించిందని ఛైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు మిల్క్ యూనియన్ సమగ్ర పనితీరును వివరించారు. రానున్న రోజుల్లో డైరీని మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళతామని ఛైర్మన్, ఎండీ, డైరెక్టర్‌లు సీఎం జగన్‌కు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, కర్నూలు మిల్క్ యూనియన్ (విజయడైరీ) ఛైర్మన్ ఎస్‌వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎండీ పరమేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రాజేష్, సొసైటీ డైరెక్టర్లు జి.విజయసింహారెడ్డి, యు.రమణ, మహిళా పాడి రైతు ఎస్. సరళమ్మ పాల్గొన్నారు.

## స్పందనలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వెలగపూడి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2016 - 2017 సంవత్సరంలో జీవో నెంబర్ 296 ద్వారా ప్రభుత్వ భూములలో నివాసముంటున్న వారికి ఉచితంగా హక్కు కల్పిస్తూ చంద్రన్న పట్టాలు సుమారు పదివేల కుటుంబాలకు పట్టాలు మంజూరు. అయినటువంటివారికి 2 సంవత్సరాలు తరువాత రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని జీవోలో ఉన్న కానీ ఇప్పటి ప్రభుత్వం జీవో పాస్ అయ్యి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించక పోవటం వలన తూర్పునియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులు తరపున హై కోర్టు ను ఆశ్రయించారు. దీనిపై హై కోర్టు డిసెంబర్ 2022 న ఈ 296 జీవో లో లబ్ధిదారుల అందరికి 4 వారల లోగ రిజిస్ట్రేషన్ చేయమని విశాఖ జిల్లా కలెక్టర్ ని జిల్లా రిజిస్టార్ ను ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ తీర్పు ను త్వరతాగతిన అమలు చేయవలసిందింగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు స్పందన కార్యక్రమం లో కలెక్టర్ కు లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో 10 వ వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, 18 వ వార్డు కార్పొరేటర్ గోలగాని మంగవేణి పోలరావు, (మిగతా 2లో)

## ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ 2023 ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి చేతులమీదుగా , రాష్ట్ర మంత్రులు మరియు ఎమ్మెల్యేల సమక్షములో ఈ నెల 18వ తేదిన విజయవాడ తాడేపల్లిలో గల సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆవిష్కరించనున్నట్లు విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు యజ్జల విజయ కుమార్ తెలిపారు. . డైరీ ఆవిష్కరణకు సంభదించి విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో గోడ ప్రతిని అసోసియేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ విడుదల చేసారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం. రాఘవులు మాట్లాడుతూ , విశాఖపట్నం నాయకులు , సభ్యులు అందరూ డైరీ ఆవిష్కరణ కార్యక్రమాకి పెద్ద ఎత్తున హాజరు అయి జయప్రదం చేయాలని కోరారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సిఎం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొరను, అరకు ఎంపీ గొట్టేటి మాధవి ను, విశాఖ జిల్లాపరిషత్ అద్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర ను, మరియు ఎమ్మెల్యేలను తప్పక హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ ప్రత్యేకముగా ఆహ్వానించారు. సంఘ కార్యక్రమాల గురించి ప్రస్తుత పరిస్థితుల విషయమై విశాఖ జిల్లాపరిషత్ అద్యక్షురాలు ముచ్చటించి అసోసియేషన్ డైరీ ఆవిష్కరణకు హాజరు అవుతామని తెలిపారు.

రాష్ట్రంలో హరిజన గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించే వ్యవస్థగాను, Dr B R అంబేద్కర్ శంఖారావం " Pay back to the Society'' సమాజానికి తిరిగి చెల్లించండి " అనే ప్రధాన సేవా భావంతో మా సంక్షేమ సంఘం పనిచేస్తుందని సునీల్ కుమార్ తెలిపారు. డైరీ ఆవిష్కరణకు సంభదించి రాజకీయ ప్రముఖులను సంఘ సభ్యులను వ్యక్తిగతంగా ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రధాన కార్య వర్గం రాష్ట్ర మంతా పర్యటిస్తున్నామని తెలిపారు. ఈ విశాఖపట్నం సమావేశంలో సంఘం లీగల్ అడ్వైసర్ యజ్జల ప్రేమ బాబు Rtd SP, అడ్వైసర్స్ E. సందీప్ (PD, DWMA), జి.నిర్మల (Chief Accounts officer, VMRDA), వై. భాస్కర బాబు (Rtd Director MES), జనరల్ సెక్రటరీ మల్లిపూడి సత్యన్నారాయణ, , SV అంబేడ్కర్ (తహసిల్దార్), Dr B. చైతన్యబాబు (అసోసియేట్ ప్రొఫెసర్ ) , విజయనగరం ఉమ్మడి జిల్లాల అద్యక్షులు మామిడి రత్న కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాత రాజేంద్ర , ముక్కల రాజేంద్ర (DEE Irrigation), యమ్మల రాజు ( excise inspector), వై. పోలీస్ (DEE, PR), నాయక్ (Aggricultural officer) , రాజ్ ప్రసాద్ (AEE,PH) తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు తమ ప్రభుత్వం కృత నిష్చయముతో ఉందని రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం.. సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ లో భాగంగా సోమవారం పోర్టు మైదానంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటికే పూర్తిగా అమలు చేశామన్నారు. అందులో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కాబట్టి వీలైనంత త్వరలో ఆ ప్రక్రియ ను పూర్తి చేస్తామన్నారు. విశాఖలో పెండింగ్ లో ఉన్న 2005 జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి ఇటీవలే తాను స్వయముగా అధికారుల తో మాట్లాడి వారి సూచన మేరకు న్యాయ సలహా కోసం సంబంధిత ఫైలును పంపించడం జరిగింది అని మంత్రి వివరించారు.. అక్కడి నుంచి ఫైల్ క్లియర్ కాగానే తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. తనకు పదవులతో పనిలేదని జర్నలిస్టులు ఎప్పుడూ తనకు సోదరులు అన్నారు. నిరంతరం తనను ప్రోత్సహించేది జర్నలిస్టులేనన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి తనకు తగిన ప్రోత్సాహం ఇచ్చినప్పటికీ , మీడియా వల్ల తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం సుదీర్ఘకాలంగా పాత్రికేయులు సంక్షేమానికి పాటుపడుతుందని తాను అన్నిటిలో బాగస్వామి కావడం జరుగుతుంది అన్నారు. వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ సేవలను మంత్రి కొనియాడారు. క్రీడా సంబరాల్లో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలిపారు


కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా జర్నలిస్టుల క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నా మన్నారు. విద్యా, వైద్యంతో పాటు జర్నలిస్టుల క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికి మాట్లడుతూ తక్షణమే 2005 జర్నలిస్ట్ ల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కరించాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి గుడివాడ సానుకూలం గా స్పందించారు.. కార్యదర్శి దాడి రవికుమార్ మాట్లాడుతూ విజేతలు ఎవరైనప్పటికీ క్రీడా స్ఫూర్తితో అందరు ముందుకు సాగడం ప్రశంసనీయమన్నారు. 22 క్యాటగిరీల్లో జర్నలిస్టులకు క్రీడలు నిర్వహించడం ఎంతో కష్టమైనప్పటికీ అందరి సహకారంతో పూర్తి చేయగలిగా మన్నారు. అనంతరం మంత్రిని వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సింహాద్రినాథుడు జ్ఞాపికను శ్రీనుబాబు బహూ కరించారు. కార్యక్రమంలో తొలుత ఇరు జట్ల (మిగతా 2లో)

## ఏరో ఇండియా 2023కు రాయబారుల రౌండ్ టేబుల్ సమావేశం

**విజయవాడ, (పీఐబీ):** రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ 2023 జనవరి 9 న న్యూఢిల్లీలో ఏరో ఇండియా 2023 కు సంబంధించి జరిగిన రాయబారుల రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్ మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ నిర్వహించిన ఈ రీచ్ అవుట్ కార్య క్రమంలో 80 కి పైగా దేశాల రాయ బారులు, హై కమిషనర్లు, చార్జీ డి అఫైర్స్ , డిఫెన్స్ అటాచీలు పాల్గొన్నారు.

2023 ఫిబ్రవరి 13 నుంచి 17 వరకు కర్ణాటకలోని బెంగళూరులో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద, 14వ ఏరో షో - ఏరో ఇండియా-2023కు హాజరు కావా లని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధు లను రక్షణ మంత్రి ఈ సందర్భంగా ఆహ్వానించారు. తమ తమ ఈ డిఫెన్స్, ఏరోస్పేస్ కంపెనీలను గ్లోబల్ ఈవెంట్ కు హాజరయ్యేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.



ఏరోస్పేస్ పరిశ్రమతో సహా భారతీయ విమానయాన-రక్షణ పరిశ్రమకు తన ఉత్పత్తులు, సాంకేతికతలు ,పరిష్కారా లను జాతీయ స్థాయి విధాన నిర్ణేతలకు ప్రదర్శించడానికి అవకాశాన్ని అందించే ప్రధాన గ్లోబల్ ఏవియేషన్ ట్రేడ్ ఫెయిర్ గా ఏరో ఇండియాను రక్షణ మంత్రి అభివర్ణించారు. ఐదు రోజుల పాటు జరి గే ఈ ప్రదర్శనలో భారత వైమానిక దళం విమాన ప్రదర్శనలతో పాటు ప్రధాన ఏరోస్పేస్ , డిఫెన్స్ ట్రేడ్ ఎక్స్పోజిషన్ సమ్మేళనం ఆవిష్కృతం అవుతుంది.

రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమల్లోని ప్రధాన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రక్షణ మేధో సంస్థలు, రక్షణ సంబంధిత సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి.

విమానయాన రంగంలో సమాచారం, ఆలోచనలు, కొత్త సాంకేతిక పరిణా మాల మార్పిడికి ఏరో ఇండియా ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుంది'' అని ఆయన అన్నారు.

ఏరో ఇండియా - 2021 విజయాన్ని శ్రీ రాజ్ నాథ్ సింగ్ గుర్తు చేస్తూ, గత ఎడిషన్ లో 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు నేరుగా, మరో 108 మంది వర్చువల్‌గా హాజరయ్యారని, ఈ కార్య క్రమంలో 63 దేశాలు పాల్గొన్నాయని, సుమారు 3,000 బిజినెస్ -2-బిజినెస్ సమావేశాలు జరిగాయని ఆయన తెలి పారు. 1,340 మందికి పైగా ఎగ్జిబిటర్లు, వ్యాపార సంస్థలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ లు, (మిగతా 2లో)

# నగర బీసీ కార్యాలయంలో సంబరాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర బీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆనాడు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా నగర బీసీ అధ్యక్షులు సత్యాల సాగరిక వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమానికి వార్డు బీసీ అధ్యక్షులు , పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ మహిళా నాయకురాలు రాష్ట్ర , జిల్లా, వార్డు , కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గరిసింగి గ్రామ సచివాలయం పరిధీ చినగంగవరం, రెగులబంద, సంతపాలెం, వెలంబయలు, చింతలపాలెం గ్రామాలలో గడపగడపకు పర్యటించిన డిప్యూటీ సీఎం నాయుడు.

గిరిశింగి సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాలకు హౌసింగ్ ద్వారా 11.90 కోట్ల రూపాయల, సంక్షేమ పథకాల ద్వారా 9.79 కోట్ల రూపాయల లబ్ధి చేకుర్చమని, చినగంగవరం గ్రామానికీ 32 లక్షల రూపాయలతోను, రేగుపాలెంనికి 18 లక్షల రూపాయలతోను, చింతలపాలెంకు 12 లక్షల రూపాయలతోను, సంతపాలెంకు 20లక్షల రూపాయలతోను, తాగు నీటి అవసరం నిమిత్తం మంజూరు చేసామని మంత్రి అన్నారు. అదేవిధంగా వెలంబయలుకు 15 లక్షల రూపాయలతో 10 వేల లీటర్ల నీటి సామర్ధ్యం కలిగిన శాశ్వతం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని RWS అధికారులకు ఆదేశించారు.

గిరిశింగి సచివాలయం పరిధిలో 18 మంది కి ఇళ్ళ పట్టాలు అందించామని పేర్కొన్నారు. అనంతరం 151 లక్ష రూపాయలతో చినగంగవరం నుండి చింతపాలెం వరకు ఏర్పాటు చేసిన తారు రోడ్డును ప్రారంభించారు. గ్రామాల్లోని డ్రైనేజ్, సిసి రోడ్లను పరిశీలించి అవసరమైన చోట్ల పనులకు నిధులను మంజూరు చేశారు. ఇళ్ల మధ్య ఉన్న కరెంట్ స్తంభాలను విద్యుత్ తీగలను త్వరితగతిన మార్పు చేయాలని సదరు అధికారులు అదేశించారు.

గ్రామంలో ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి నాడు - నేడు పనులలో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్య శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి భాస్కరరావు, పార్టీ అధ్యక్షులు బాబు రావు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 10-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : బ. తదియ ఉ. 09.39
నక్షత్రం : ఆశ్లేష తె. 07.19
వర్జ్యం : రా. 08.28 ల 10.11 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# (మొదటి పేజీ తరువాయిలు)

## 17వ ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం

భూగ్రహం లో అన్ని ప్రాంతాల ను చుట్టివచ్చారు. వారు విభిన్న సంస్కృతుల మరియు సంప్రదాయాల మధ్య మనుగడ సాగిస్తూనే వ్యాపార భాగస్వామ్యాల ద్వారా సమృద్ధి తాలూకు అవకాశాల ను చేజిక్కించుకొన్నారు అని పేర్కొన్నారు. ప్రపంచ చిత్రపటం లో ప్రవాసి భారతీయు ల సంఖ్య ను మనం చూసినప్పుడు, అనేకమైన దృశ్యాలు కానవస్తాయి. అవి 'వసుధైవ కుటుంబకమ్' చిత్రం గా రూపుదాల్చుతాయిబీ అంతేకాదు, ఎవరైనా ఇద్దరు ప్రవాస భారతీయులు ఏ విదేశం లో అయినా కలుసుకొన్నారు అంటే 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' భావన పెల్లుబుకుతుంది అని ఆయన అన్నారు. ప్రపంచం లోని వేరు వేరు ప్రాంతాల లో ప్రవాసుల ను అత్యంత ప్రజాస్వామికమైనటువంటి, శాంతి కాముకులు అయినటువంటి మరియు క్రమశిక్షణ కలిగినటువంటి పౌరులు అని చెప్పుకొంటూ ఉంటే అప్పుడు ప్రజాస్వామ్యా ని కి తల్లి వంటి దేశాని కి చెందిన వారం అనే భావన బహువిధాలు గా కలుగుతుంటుంది అని ఆయన అన్నారు. ప్రవాసి భారతీయుల లో ప్రతి ఒక్కరు భారతదేశాని కి చెందిన జాతీయ దూత లు అని తాను అంటానని ప్రధాన మంత్రి అన్నారు. ఇలా ఎందుకు అంటే వారి తోడ్పాటు ను ప్రపంచం గణించే సంద్భాల లో వారు ఒక శక్తివంతమైన మరియు సమర్థత కలిగిన భారతదేశం యొక్క వాణి ని మారుమోగింప చేస్తున్నట్లే అవుతుంది అని ఆయన వివరించారు. "మీరు భారతదేశం యొక్క, 'మేక్ ఇన్ ఇండియా' యొక్క, యోగ యొక్క, ఆయుర్వేద యొక్క, భారతదేశ కుటీర పరిశ్రమలు మరియు హస్తకళ ల యొక్క జాతీయ దూత లు గా ఉన్నారు" అని ఆయన చెప్పసాగారు. "అదే కాలం లో మీరు భారతదేశం యొక్క చిరుధాన్యాల కు సైతం బ్రాండ్ అంబాసడర్ లు" అని ఆయన అన్నారు. 2023వ సంవత్సరాన్ని 'చిరుధాన్యాల యొక్క అంతర్జాతీయ సంవత్సరం' గా ప్రకటించిన సంగతి ని ఆయన ప్రస్తావించి, ప్రతి ఒక్కరు వెనుదిరిగి వెళ్ళేటప్పుడు కొన్ని చిరుధాన్యాల ఉత్పత్తుల ను వారి వెంట తీసుకు పోవాలంటూ విజ్ఞప్తి చేశారు.

భారతదేశాన్ని గురించి మరింత గా తెలుసుకోవాలి అని ప్రపంచ దేశాల లో ఉన్న అభిలాష ను నెరవేర్చడం లో ప్రవాస భారతీయులు ముఖ్య పాత్ర ను పోషించవలసి ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తి తో భారతదేశానికేసి చూస్తున్నాయి అని ఆయన అన్నారు. ఇటీవల కొన్నేళ్ళు గా దేశం అసాధారణమైనటువంటి కార్యసాధనల ను సొంతం చేసుకొంది అని ఆయన చెప్పారు. ఈ సందర్భం లో ప్రధాన మంత్రి మేక్ ఇన్ ఇండియా వేక్సీన్ ను గురించి మరియు రెకార్డు సంఖ్య లో 220 కోట్ల కు పైగా ఉచిత డోజుల ను భారతీయు లకు అందజేయడాన్ని గురించి ఉదాహరించారు. ప్రస్తుతం అస్థిరత కొనసాగుతున్న వేళ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తాలూకు ముఖచిత్రం లో భారతదేశం ప్రముఖ స్థానాన్ని దక్కించుకోవడాన్ని గురించి కూడా ఆయన తన ప్రసంగం లో ప్రస్తావించారు. భారతదేశం ప్రపంచం లో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా రూపొందింది అని ఆయన అన్నారు. ఆయన ఇంకా కొన్ని ఉదాహరణల ను ఇస్తూ, భారతదేశం లో స్టార్ట్-అప్ ఇకోసిస్టమ్ ప్రవర్ధమానం అవుతోందని, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం లో మేక్ ఇన్ ఇండియా తనదైన గుర్తింపు ను తెచ్చుకొంటోందన్నారు. తేజస్ పోరాట విమానాలు, యుద్ధ నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ మరియు పరమాణు జలాంతర్గామి అరిహంత్ లను గురించి ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యం లో భారతదేశం గురించి ప్రపంచ ప్రజల లో కుతూహలం ఏర్పడడం స్వాభావికమే అని ఆయన అన్నారు. భారతదేశం లో నగదు చలామణి తక్కువ గా ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థ ను గురించి, ఫిన్ టెక్ ను గురించి కూడా ప్రధాన మంత్రి చెప్తూ, ప్రపంచం లో వాస్తవ కాల ప్రాతిపదిక న చోటు చేసుకొంటున్నటువంటి డిజిటల్ ట్రాన్సాక్శన్స్ లో 40 శాతం లావాదేవీ లు భారతదేశం లోనే జరుగుతున్నాయి అని వివరించారు. అంతరిక్ష సాంకేతిక విజ్ఞానాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, వందల కొద్దీ మానవ నిర్మిత ఉపగ్రహాల ను ఏక కాలం లో అంతరిక్షం లోకి ప్రవేశపెట్టినటువంటి అనేక రికార్డు లను భారతదేశం నెలకొల్పుతోంది అన్నారు. భారతదేశం లో సాఫ్ట్ వేర్ మరియు డిజిటల్ టెక్నాలజీ పరిశ్రమల ను గురించి ప్రధాన మంత్రి చెప్తూ కాలం తో పాటే భారతదేశం యొక్క సామర్థ్యం వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. "భారతదేశం ఇస్తున్నటువంటి సందేశాని కి ఒక విశిష్టమైనటువంటి ప్రాముఖ్యం ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం యొక్క బలం భవిష్యత్తు లో ఒక పెద్ద ఉత్తేజాన్ని అందుకోనుంది అని ఆయన పేర్కొన్నారు. భారతదేశం యొక్క సంస్కృతి , సంప్రదాయాల ను గురించినటువంటి జ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడం ఒక్కటే కాకుండా దేశం సాధిస్తున్న ప్రగతి ని గురించి సైతం అవగాహన ను ఏర్పరచుకోండి అంటూ ప్రధాన మంత్రి సమ్మేళనం లో పాలుపంచుకొన్న ప్రతి ఒక్కరి కి విజ్ఞప్తి ని చేశారు.

జి-20 అధ్యక్ష బాధ్యతల ను భారతదేశం ఈ సంవత్సరం లో చేపడుతున్న సంగతి ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, ఈ యొక్క బాధ్యత ఒక స్థిరమైన భవిష్యత్తు ను చేజిక్కించుకోవడాని కి, అదే విధం గా తత్సంబంధిత అనుభవాల నుండి నేర్చుకోవడానికి భారతదేశం తాలూకు గత అనుభవాల ను ప్రపంచం తెలుసుకొనేటట్లు చూడడాని కి అందివచ్చిన ఒక గొప్ప అవకాశం అని కూడా ఆయన అన్నారు. "జి-20 అనేది దౌత్యపరమైన కార్యక్రమం ఒక్కటే కాదు. దాని ని సార్వత్రిక భాగస్వామ్యం తో కూడిన ఒక చరిత్రాత్మకమైన కార్యక్రమం గా తీర్చిదిద్దుకోవాలి. ఈ క్రమం లో ఎవరైనా సరే "అతిథి దేవో భవ" అనేటటువంటి భావన ను గురించి కూడా ను అనుభూతి ని పొందవచ్చును" అని ప్రధాన మంత్రి అన్నారు. జి-20 శిఖర సమ్మేళనం లో భాగం గా 200కు పైగా సమావేశాలు భారతదేశం లోని వేరు వేరు నగరాల లో జరుగనున్నాయి. మరి ఇది అనేక దేశాల ప్రతినిధుల తో అర్థవంతమైనటువంటి సంబంధాల ను ఏర్పరచుకోవడం కోసం దక్కే ఒక గొప్ప అవకాశం కాగలదు అని ఆయన తెలిపారు.

ప్రస్తుతం భారతదేశాని కి జ్ఞాన కేంద్రం గా మారేటటువంటి అవకాశం ఒక్కటే లభించడం అనేది కాకుండా ప్రపంచం లో నైపుణ్య రాజధాని గా కూడా మారేచేటటువంటి అవకాశం లభించింది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం లోని యువత లో గల నైపుణ్యం, విలువ లు మరియు శ్రమ సంబంధి నీతి నియమాల ను గురించి ఆయన నొక్కిచెప్పారు. "నైపుణ్య రాజధాని అనేది ప్రపంచ వృద్ధి కి చోదక శక్తి గా ఆవిర్భవించగలదు" అని ప్రధాన మంత్రి అన్నారు. తదుపరి తరాని కి చెందిన ప్రవాసి భారతీయ యువత లోని అభినివేశాన్ని గురించి ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ప్రస్తావించారు. యువత కు వారి దేశాన్ని గురించి చెప్పండి, దేశాన్ని సందర్శించడాని కి వారి కి అవకాశాల ను కూడా కల్పించండి అంటూ సభికుల ను ఆయన కోరారు. "సాంప్రదాయిక అవగాహన తోను, ఆధునికమైన దృక్పథం తోను ఈ యువ ప్రవాసి లు ప్రపంచాని కి భారతదేశాన్ని గురించి మరింత ప్రభావశీలమైన రీతి లో తెలియ జేయగలుగుతారు. యువత లో భారతదేశాన్ని గురించి న జిజ్ఞాస అధికం అవుతున్న కొద్దీ భారతదేశం యొక్క పర్యటన, పరిశోధన రంగాలు మరియు భారతదేశం యొక్క కీర్తి ఇంతలంతలు అవుతాయి" అని ఆయన అన్నారు. అటువంటి యువత పండుగల సందర్భాల లో భారతదేశాన్ని సందర్శించడమో లేదా 'ఆజాదీ కా అమృత మహోత్సవ్' తో ముడిపడిన కార్యక్రమాల తో అనుబంధాన్ని ఏర్పరచుకోవడమో చేయవచ్చు అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రవాసీ భారతీయులు వారు ఉంటున్న దేశాల లో అందజేస్తున్న తోడ్పాటు, వారి యొక్క సంఘర్షణ మరియు వారి జీవితాల ను గురించి విశ్వవిద్యాలయాల ద్వారాను, పరిశోధన సంస్థల ద్వారాను స్థిర ప్రాతిపదికన ప్రయాస జరుగుతూ ఉండాలి అని ప్రధాన మంత్రి సూచన చేశారు. ప్రతి ఒక్క భారత వంశీకుడు/భారత వంశీకురాలు వారితో పాటు గా యావత్తు భారతదేశాన్ని వారి భుజస్కందాల పై మోస్తూ ఉంటారు అని ప్రధాన మంత్రి అన్నారు. "గడచిన 8 సంవత్సరాల లో భారతదేశం తన ప్రవాసి సముదాయాన్ని బలపరచడం కోసం ప్రయత్నాల ను చేసింది. మీరు ఎక్కడ ఉన్నప్పటికీ కూడా ను దేశం మీ యొక్క ప్రయోజనాల ను గురించి మరియు మీ యొక్క ఆశల ను గురించి పట్టించుకోవడానికి దేశం కట్టుబడి ఉంది అనేదే వర్తమానం లో భారతదేశం యొక్క వచనబద్ధత గా ఉంది" అని ఆయన అన్నారు.

ప్రత్యేక అతిధులు గయానా సహకార రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ, సూరినామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు చంద్రికాపర్సాద్ సంతోఖీ ల వ్యాఖ్యలు, సూచనలకు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన వారిలో - గయానా సహకార రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ, సూరినామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ చంద్రికా పర్సాద్ సంతోఖీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ పటేల్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, కేంద్ర సహాయ మంత్రులు శ్రీమతి మీనాక్షి లేఖి, వి మురళీధరన్, డాక్టర్ రాజ్ కుమార్ రంజన్ సింగ్ మొదలైన వారు ఉన్నారు.

ప్రవాసీ భారతీయ దివస్ (పి.బి.డి) సమ్మేళనం అనేది భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం, విదేశాల్లో ఉన్న భారతీయులను కలవడానికి, వారితో అనుసంధానం కావడంతో పాటు, ప్రవాస భారతీయులు ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించుకోడానికి, ఇది ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుంది. 17వ ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్యంతో 2023 జనవరి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఇండోర్ లో నిర్వహించడం జరుగుతోంది. "ప్రవాస భారతీయులు : అమృత్ కాల్ లో భారతదేశ పురోగతికి విశ్వసనీయ భాగస్వాములు" అనే ఇతివృత్తంతో ఈ ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం జరుగుతోంది. దాదాపు 70 దేశాల నుంచి సుమారు 3,500 మందికి పైగా ప్రవాస భారతీయులు, ఈ ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

సురక్షితమైన, చట్టబద్ధమైన, క్రమబద్ధమైన, నైపుణ్యం కలిగిన వలసల ప్రాముఖ్యతను నొక్కిచెప్పేందుకు 'సురక్షిత్ జాయేన్, ప్రశిక్షిత్ జాయేన్' అనే స్మారక తపాలా బిళ్ళ ను కూడా ఈ సందర్భంగా విడుదల చేయడం జరిగింది. భారతదేశ స్వాతంత్ర్యం లో మన ప్రవాస స్వాతంత్ర్య సమరయోధుల సహకారాన్ని ప్రత్యేకంగా తెలియజెప్పే విధంగా "ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రవాస భారతీయుల సహకారం" అనే అంశంపై మొట్టమొదటి డిజిటల్ ప్రవాసీ భారతీయ దివస్ ప్రదర్శనను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు.

ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం లో ఐదు ముఖ్యమైన విషయాలపై ప్లీనరీ సదస్సులు ఏర్పాటు చేశారు -

యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షతన 'ఆవిష్కరణలు, నూతన సాంకేతికతల్లో ప్రవాస భారతీయ యువత పాత్ర' పై మొదటి ప్లీనరీ.

""అమృత్ కాల్ సమయంలో భారతీయ ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో భారతీయ డయాస్పొరా పాత్ర : విజన్ ఏ 2047" అనే ఇతివృత్తం పై రెండవ ప్లీనరీ ఏర్పాటయింది. దీనికి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షత వహించగా, విదేశాంగ శాఖ సహాయ మంత్రి డాక్టర్ రాజ్ కుమార్ రంజన్ సింగ్ సహ-అధ్యక్షత వహించారు.

విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి అధ్యక్షతన 'భారతదేశ మృదువైన శక్తిని ఉపయోగించుకోవడం - క్రాఫ్ట్, వంటకాలు, సృజనాత్మకత ద్వారా సద్భావన' అనే ఇతివృత్తం పై మూడవ ప్లీనరీ ఏర్పాటు చేయడం జరిగింది.

'ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న భారత శ్రామిక శక్తి - ప్రవాస భారతీయుల పాత్ర' అనే ఇతివృత్తంతో, కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన నాల్గవ ప్లీనరీ ఏర్పాటు చేయడం జరిగింది.

'దేశ నిర్మాణంలో సమగ్ర విధానం దిశగా ప్రవాస పారిశ్రామికవేత్తల సామర్థ్యాన్ని వినియోగించుకోవడం' అనే ఇతివృత్తంతో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఐదవ ప్లీనరీ ఏర్పాటు చేయడం జరిగింది.

అన్ని ప్లీనరీ సదస్సుల్లోనూ ప్రముఖ ప్రవాస భారతీయ నిపుణులను ఆహ్వానించి, ప్యానెల్ చర్చలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

17వ ప్రవాసీ భారతీయ దివస్ ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఎందుకంటే ఇది నాలుగు సంవత్సరాల విరామం తర్వాత, అదేవిధంగా, కోవిడ్-19 మహమ్మారి ప్రారంభమైన తర్వాత భౌతికంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఇంతకు ముందు 2021 లో మహమ్మారి సమయంలో నిర్వహించిన ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనం దృశ్య మాధ్యమం ద్వారా జరిగింది.

## ఆర్థికాభివృద్ధికి విద్య బలమైన సాధనం

వ్యక్తి మంచి విద్యాధికునిగా మారినప్పుడు గణనీయమైన ఆదాయార్జనతో పేదరికం నుండి బయటపడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలలో సుమారు 4,500 మంది పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.96 లక్షల ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో అర్హులైన బలహీన వర్గాల విద్యార్థులకు శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఔత్సాహిక విద్యార్థులకు మేలు చేకూర్చుతుందన్నారు.

జాతీయ విద్యా విధానం-2020 విద్యారంగంలో పెద్ద సంస్కరణలను తీసుకొచ్చిందన్నారు. రాబోయే దశాబ్దాల్లో భారతదేశాన్ని విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చగలదని గవర్నర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, ట్రస్టు వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఇ.వి. నారాయణ, వాణిజ్య పన్నుల శాఖ మాజీ అదనపు కమిషనర్ వై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వెలగపూడి

విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్, 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, 13వ అధ్యక్షులు పత్రికొండ ధర్మారావు,10 వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 12 వ వార్డుఅధ్యక్షులు గాడి సత్యం,తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లకు త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం

క్రీడాకారులను మంత్రి పరిచయం చేసుకుని కాసేపు బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకర్ బాబు, చైర్మన్ జి. నరసింహారావు, కోశాధికారి పి.భాస్కర్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెస్సార్ ప్రసాద్, గిరిబాబు వరలక్ష్మి దివాకర్, ఈశ్వర్ రావు మాధవరావు శేఖర్ మంత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏరో ఇండియా 2023కు రాయబారుల రౌండ్ టేబుల్ సమావేశం

ఎంఎస్ ఎంఈలు, సాయుధ దళాలు, అనేక దేశాల ప్రతినిధులు పాల్గొన్న డిఫెన్స్ ఎక్స్ పో 2022 భారీ విజయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. 451 అవగాహన ఒప్పందాలు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ ఒప్పందాలు, ఉత్పత్తుల ఆవిష్కరణలు, దేశీయ వ్యాపారాలకు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఆర్డర్లు డిఫెన్స్ ఎక్స్ పో విజయానికి నిదర్శనమని ఆయన చెప్పారు. ఏరో ఇండియా-2023 లో ఎగ్జిబిటర్లు , మిత్ర దేశాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని రక్షణ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇప్పటివరకు ఏర్పడిన భాగస్వామ్యాలకు మద్దతు ఇవ్వడానికి , భవిష్యత్తు వృద్ధి కోసం కొత్త సంబంధాలను ఏర్పరచడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

భారతదేశ పెరుగుతున్న రక్షణ, పారిశ్రామిక సామర్థ్యాల గురించి శ్రీ రాజ్ నాథ్ సింగ్ వివరిస్తూ, ముఖ్యంగా డ్రోన్లు, సైబర్-టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రాడార్లు మొదలైన అభివృద్ధి చెందుతున్న రంగాలలో తయారీ సామర్థ్యాలను పెంచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఒక దృఢమైన డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ సృష్టించబడిందని, ఇది ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం ప్రముఖ రక్షణ ఎగుమతిదారుగా ఆవిర్భవించడానికి దారితీసిందని ఆయన అన్నారు. గత ఐదేళ్లలో రక్షణ ఎగుమతులు ఎనిమిది రెట్లు పెరిగాయని, ఇప్పుడు భారతదేశం 75 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తోందని చెప్పారు.

"మన పెద్ద జనాభా , అపారమైన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ సృష్టికి దారితీసింది, ఇది అధిక సాంకేతిక రంగాలలో స్టార్ట్-అప్ ల నేతృత్వంలో ఉంది.తక్కువ ఖర్చుతో అత్యాధునిక రక్షణ వేదికలు, వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి ఇవి ఆర్ అండ్ డి సంస్థలు, పరిశ్రమలతో కలిసి పనిచేస్తున్నాయి" అని రక్షణ మంత్రి చెప్పారు. భారతీయ ఏరోస్పేస్, రక్షణ తయారీ రంగం భవిష్యత్ సవాళ్లను స్వీకరించడానికి ,అభివృద్ధి చెందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి సంసిద్ధంగా ఉందని చెప్పారు. తేలికపాటి యుద్ధ విమానాలను భారతదేశం దేశీయంగా ఉత్పత్తి చేసిందని, తేలికపాటి యుటిలిటీ హెలికాప్టర్ల తయారీ కూడా ప్రారంభమైందని ఆయన తెలిపారు.

'మేక్ ఇన్ ఇండియా' కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు కేవలం భారతదేశానికి మాత్రమే ఉద్దేశించినవి కాదని స్పష్టం చేస్తూ, "మన స్వావలంబన చొరవ భాగస్వామ్య దేశాలతో రక్షణ సంబంధాల కొత్త నమూనాకు నాంది. ప్రపంచ రక్షణ పరిశ్రమ దిగ్గజాలతో భాగస్వామ్యాలు జరుగుతున్నాయి" అని శ్రీ రాజ్ నాథ్ సింగ్ అన్నారు. భారత వైమానిక దళానికి సి-295 యుద్ధ విమానాల తయారీ కోసం టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ , స్పెయిన్ లోని ఎయిర్ బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ ఎస్ ఏ భాగస్వామ్యం ద్వారా ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు.

'మేక్ ఇన్ ఇండియా' అంటే 'మేక్ ఫర్ ది వరల్డ్'. రక్షణ పరిశోధన ,అభివృద్ధి, ఉత్పత్తిలో ఉమ్మడి ప్రయత్నాలు భాగస్వామ్యాల కోసం అందరికీ బహిరంగ ఆఫర్ గా మారుతుంది" అని ఆయన అన్నారు.

ఇతర దేశాలతో భారతదేశ రక్షణ పరిశ్రమ భాగస్వామ్యాన్ని వేరుచేసే రెండు కీలక పదాలు 'భాగస్వామ్యం', 'ఉమ్మడి ప్రయత్నాలు' అని రక్షణ మంత్రి పేర్కొన్నారు. కొన్ని దేశాలను ఇతరులకన్నా ఉన్నతమైనవిగా పరిగణించే ప్రపంచ వ్యవస్థ క్రమానుగత భావనను భారతదేశం విశ్వసించదని ఆయన స్పష్టం చేశారు. 'భారత దేశ అంతర్జాతీయ సంబంధాలు మానవ సమానత్వం, గౌరవం ద్వారా మార్గనిర్దేశం చేయబడతాయి, ఇది మన పురాతన నైతికతలో భాగం. క్లయింట్ లేదా శాటిలైట్ స్టేట్‌గా తయారు చేయడం లేదా మారడంపై మాకు నమ్మకం లేదు, కాబట్టి, మేము ఏదైనా దేశంతో భాగస్వామిగా ఉన్నప్పుడు, అది సార్వభౌమ సమానత్వం , పరస్పర గౌరవం ఆధారంగా ఉంటుంది. సురక్షితమైన సుసంపన్నమైన ప్రపంచం సాధించాలనే మా చిరకాల లక్ష్యం దిశగా కృషి చేస్తున్నందున సంబంధాలను ఏర్పరచుకోవడం భారతదేశ సహజ గుణం" అని ఆయన అన్నారు.

భారతదేశం కొనుగోలుదారు లేదా అమ్మకందారు అనే దానితో సంబంధం లేకుండా సహ-అభివృద్ధి ,సహ-ఉత్పత్తి నమూనాతో కొనుగోలుదారు -అమ్మకందారు మధ్య సంబంధాన్ని అధిగమించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా శ్రీ రాజ్ నాథ్ సింగ్ అభివర్ణించారు."మేము ప్రధాన రక్షణ కొనుగోలుదారు , గణనీయమైన రక్షణ ఎగుమతిదారు. మన విలువైన భాగస్వామ్య దేశాల నుంచి రక్షణ పరికరాలను కొనుగోలు చేస్తున్నప్పుడు, వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకుంటారు, భారతదేశంలో తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. వివిధ ఉప వ్యవస్థల కోసం మన స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తారు. మేము మా రక్షణ పరికరాలను ఎగుమతి చేసేటప్పుడు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ, సహ ఉత్పత్తి మొదలైన వాటిని పంచుకోవడం ద్వారా కొనుగోలుదారుడి సామర్థ్య అభివృద్ధికి మేము మా పూర్తి మద్దతును అందిస్తాము" అని ఆయన అన్నారు.

భారతదేశ జి 20 అధ్యక్ష పదవిపై తన అభిప్రాయాలను పంచుకున్న శ్రీ రాజ్ నాథ్ సింగ్ , రాబోయే శిఖరాగ్ర సమావేశం ప్రధాన భౌగోళిక రాజకీయ సంక్షోభం, ఆహార ,ఇంధన భద్రత ఆందోళనలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల పై మందకొడి పురోగతి, పెరుగుతున్న ప్రభుత్వ రుణ భారం ,అత్యవసర వాతావరణ మార్పు సంబంధిత సమస్యల నేపథ్యంలో జరుగు తుందని పేర్కొన్నారు. జి 20 లో ఏకాభిప్రాయాన్ని సాధించడానికి, మరింత సురక్షితమైన, సంపన్నమైన, సుస్థిరమైన, న్యాయమైన ప్రపంచం కోసం ఎజెండాను రూపొందించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన వివరించారు. అధ్యక్ష స్థానం లో ఉన్న భారత్ ప్రపంచానికి అభివృద్ధి, ప్రజాస్వామ్యం, వైవిధ్యం అనే తన మూడు ముఖ్య సూత్రాలను (త్రీడీలను) చెబుతుందని తెలిపారు.

రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమానే మాట్లాడుతూ, ప్రపంచం వినూత్న పరిష్కారాల కోసం ఎదురుచూస్తున్న ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు హబ్ గా భారతదేశం వేగంగా ఎదుగుతోందని, అన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో రాణించాలనే ఆకాంక్ష నెరవేర్చు కోవడం లో ఎగ్జిబిటర్లు, భాగస్వాములు తమ ఆలోచనలను పరస్పరం పంచుకోవడానికి, భాగస్వామ్యాలు కుదుర్చుకోవడానికి ఏరో ఇండియా- 2023 అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు.

రాయబారుల సమావేశంలో, ఏరో ఇండియా 2023 వివరణాత్మక అవలోకనాన్ని ప్రతినిధులకు ఇచ్చారు. 'రన్ వే టు ఎ బిలియన్ ఆపర్చ్యునిటీస్' అనే ఇతివృత్తం తో ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని యెలహంకలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో మొత్తం 1.08 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు 645 మందికి పైగా ఎగ్జిబిటర్లు ఈ ఈవెంట్ కోసం రిజిస్టర్ చేసుకున్నారు, 80 దేశాలు తమ భాగస్వామ్యాన్ని ధృవీకరించాయి. రక్షణ మంత్రుల కాన్క్లేవ్ 'స్పీడ్'తో పాటు సీఈఓ రౌండ్ టేబుల్ సమావేశం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉంది.

రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, నేవల్ స్టాఫ్ డిప్యూటీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ మహీంద్రు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 10-01-2023


## అరుణాచలం విశిష్టత

అరుణాచలం ఈ పేరే ఒక మాయ ఒక అద్భుతం అక్కడికి వెళ్లినవారికి ఏమవుతుందనేది తెలియదు కానీ ఆ కొండ అయస్కాంత శక్తిలాగా లాగేస్తుంది అక్కడే ఉంటే చాలు ఇంకేమీ అవసరం లేదు అనిపిస్తుంది. మనసు అరుణాచలశివ అంటూ ధ్యానం చేస్తుంటుంది, ఆ గిరి 260 కోట్ల సంవత్సరములుగా ఉంది అని పురావాస్తు శాఖ వారు నిర్ధారించారు.. ఆ కొండ రూపంలో దక్షిణామూర్తి ఉంటారు సాక్షాత్తు స్వామి అమ్మవారు అర్ధనారీశ్వరరూపంలో ఉన్నారు అక్కడ, మనం అక్కడ అప్రయత్నంగానే ధ్యానంలోకి వెళ్లిపోతాము సమయం తెలియకుండా ఎంత సేపయినా అలా ధ్యానంలో ఉండిపోవచ్చు, భవబంధాలు గుర్తుకు రావు, బాహ్యస్పృహ ఉండదు. అలా ధ్యానంలో ఉన్న సమయంలో ఎందరో సిద్ధులు, అక్కడ సంచరిస్తున్న అశరీరుల దర్శనం, వారి వాక్కు కూడా మన మనో చక్షువులచే వినవచ్చు .

ఆ స్థలంకి ఉన్న శక్తి అలాంటిది. మనం ఒక్క అడుగు ముందుకు వేస్తే చాలు, మనస్సును ఎంతో ఉన్నత స్థితికి తీసుకెళ్లిపోతుంది అక్కడి వాతావరణం, అన్నీ మర్చిపోయి అరుణాచల శివ అనే మాయలోకి మునిగిపోతాము.. ఆ మాయ ఎప్పటికి వదలదు , మాయ అని ఎందుకు అంటున్నాను అంటే అప్పటి వరకు గడిచిన జీవితాన్ని అక్కడ అడుగు పెట్టాక మర్చిపోతాము, అరుణాచలంలో అడుగు పెట్టాక అక్కడి నుండి జీవితం కొత్తగా మొదలు అవుతుంది అదే మెదలు అదే చివర అనే ధ్యాసకు లోనవుతుంది మనసు, అంతే ఆ మాయలో జీవితకాలం మొత్తం కూడా గడిచిపోవచ్చు..

ఎందరో నాస్తికులు కూడా కుతూహలంతో ఆ గిరి ప్రదక్షిణ చేసి అక్కడ ఏదో మాయ ఒక మహా శక్తిలాగా మనసులాగేస్తుందని అని కారణం తెలియని ఆనందాన్ని పొందుతామని చెప్పిన సంఘటనలు ఉన్నాయి , దేవుడికి దండం పెట్టని వారు కూడా దాసోహం అంటూ ఆ కొండ చుట్టూ పడి దొర్లేస్తారు ఆ స్వామి కరుణామయుడు నాస్తికులకే అంత అనుభూతి కలిగితే భక్తుల పరిస్థితి ఎలా ఉంటుంది అడుగడుగునా శివ దర్శనం నిదర్శనం కనపడుతూనే ఉంటుంది..

'అరుణాచలం' అనే పదానికి ఎవరి అవగాహనను బట్టి వారు అనేక అర్థాలను చెప్పుకున్నారు.

అరుణాచలం అంటే ఆగమ ప్రధానులు అరుణాచలేశ్వర దేవాలయములో ప్రతిష్ఠింపబడిన శివలింగం. పౌరాణికులకు అరుణాచల పర్వతం భక్తులకు శివ స్వరూపం.యోగులకు పరంజ్యోతి దానికి అతీతం కూడా. జ్ఞానోపాసకులకు హృదయస్థుడైన పురుషుడు. నిర్గుణ అభిమానులకు నిష్కల జ్యోతి. భూతత్వ పరిశోధకులకు అతి ప్రాచీన మైన కొండ ఇలా ఎన్నో ఎన్నెన్నో అర్థాలను చెబుతున్నారు.

కానీ భగవాన్ శ్రీ రమణ మహర్షి వాక్కుల కు వేరే ప్రమాణముల ఆవశ్యకత లేదు. వారు అనేక పర్యాయములు అరుణాచలం గురించి ప్రస్తావించడం జరిగింది. అరుణాచలం సాక్షాత్తు కైలాసమే అన్నారు. ఈ క్షేత్రములో ప్రతి శిలా శివలింగమే. ఈ క్షేత్రములో తీసుకొన్న ఆహారము, నీరు అమృతమే. ఈ క్షేత్రములో ఏమి మాట్లాడుకున్నా శివ స్తోత్రమే. ఈ క్షేత్రంలో ఏ కర్మ చేసినా అది శివ పూజయే. గిరి ప్రద క్షిణ చేస్తే మొత్తం సృష్టిని చుట్టి వచ్చినట్లే. గిరిచుట్టూ ఉన్న 24 మైళ్ళలోపు ఎక్కడ మరణించినా వారికి ముక్తి కలుగుతుంది. కమలాలయమును తిరువారూర్ నందు జన్మించినచో ముక్తి కలుగుతుంది. అలాగే కాశీ క్షేత్రములో మరణిస్తే ముక్తి కలుగుతుంది. కానీ అరుణాచలములో పుట్టడం, మరణిం చడం జరిగితే ముక్తి కలగడంతోపాటు అరుణాచలమును స్మరిస్తే చాలు ముక్తి కలుగుతుంది. దీనిని బట్టి అరుణాచలం ఎంత గొప్ప విశిష్టత కలిగిన క్షేత్రమో తెలుస్తున్నది. మిగిలిన అన్ని గిరులను ఒక దేవతకు నివాస స్థానాలుగా వర్ణించారు.

అరుణాచలాన్ని మాత్రం గిరి రూపంలో నున్న దేవుడే అంటారు. మనం దేహంతో తాదాత్మ్యం చెందినట్లే పరమ శివుడు ఈ కొండతో తాదాత్యము చెందాడు. అందువల్ల ఈ కొండ పరమశివుడే. తనను అన్వేషించే భక్తులపై కరుణతో వాళ్లకు కనపడాలని శివుడు కొండ రూపం దాల్చాడు.

ఎంతో మంది అక్కడి నుండి రాలేక అరుణగిరికి దూరంగా ఉండలేక అక్కడే స్థిరపడిపోయారు.. ఒక మైనింగ్ వ్యాపారం చేసే ఆవిడ యిరువది సంవత్సరములుగా అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ నుండే తన వ్యాపార పనులు చేసుకుంటూ ప్రతి రోజూ గిరి ప్రదక్షిణ చేస్తున్నారు ఇంకొకరు పన్నెండు సంవత్సరములుగా అక్కడే నివాసం ఉంటున్నారుడు, అక్కడి వాస్తవ్యులు కొందరు ప్రతిరోజూ గిరి ప్రదక్షిణ దీక్షగా చేస్తున్నారు.. ఎందరో అక్కడ స్థిరపడ్డారు నిత్యం ఆ కొండను దర్శించి పునీతులవుతున్నారు, వారి లక్ష్యం ఒక్కటే బతికి ఉన్నంత కాలం అలా ప్రదక్షిణ చేసుకుంటూ అక్కడే ప్రాణం వదిలేయడం శివైక్యం పొందటం..

గిరి ప్రదక్షిణ శ్రద్ధగా చేయాలి భక్తితో ఆనందిస్తూ చేయాలి అడుగడుగునా మహామాయని అనుభూతి చెందుతూ చేయాలి, వ్యర్థప్రేలాపన చేయకూడదు సమయం వినియోగించుకోవాలి. ఇది అక్కడ ఉండే వారి కోరిక.

# స్పందనకు 312 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్పందన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టరు డా.కృతికా శుక్లా..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం-312 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని..ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కార నివేదికకు అర్జీ దారి సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రైతు పుల్లేటి గంగాధర్‌కి సత్కారం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన పుల్లేటి సత్యనారాయణ కుమారుడు గంగాధర్ తండ్రి నుండి నేర్చుకున్న గో ఆధారిత సేంద్రియ వ్యవసాయం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ ఉత్తమ దిగుబడిని సాధిస్తున్నాడు రసాయనాలతో భూమాతను కలుషితం చేయకూడదని సేంద్రియ వ్యవసాయంతో ఉత్తమమైన ఫలితాలు సాధించవచ్చు అని నిరూపిస్తూ గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉత్తమ రైతుగా గుర్తింపు పొంది ప్రభుత్వం నుంచి అనేక పురస్కారాలు పొందడం జరిగింది. ఈరోజు విశాఖపట్నంలో నిర్వహించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం మేళాలో ప్రత్యేకంగా గంగాధర్ ని గంగాధర్ ప్రకృతి వ్యవసాయంలో చేస్తున్న సేవకి ప్రముఖులు చేత సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ గారు ఖాదర్ వాలీ గారు గోవర్ధన్ గారు వ్యవసాయ శాస్త్రవేత్తలు మొదలైన వారు పాల్గొన్నారు గంగాధర్ కి లభించిన సత్కారంకి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఆడారి తులసీరావుకు మంత్రి ధర్మాన నివాళి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు చిత్రపటానికికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి వర్యులు ధర్మాన ప్రసాదరావు నివాళులు అర్పించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలిలో తులసీరావు కుటుంబ సభ్యులను మంత్రి ధర్మాన పరామర్శించారు.



## నూతన ఫండ్ ఆఫరింగ్ (ఎన్ఎఫ్ఓ) హెచ్ఎస్‌బీసీ మల్టీ క్యాప్ ఫండ్‌ను విడుదల చేసిన హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్ నేడు తాము హెచ్ఎస్‌బీసీ మల్టీ క్యాప్ ఫండ్-ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకాన్ని విడుదల చేసినట్లు వెల్లడించింది. లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్స్ వ్యాప్తంగా ఇది పెట్టుబడులు పెట్టనుంది.

ఈ నూతన ఫండ్ ఆఫరింగ్ (ఎన్ఎఫ్ఓ)ను 10 జనవరి 2023 న తెరుస్తారు మరియు 24 జనవరి 2023 న మూసి వేస్తారు. మార్కెట్ క్యాపిటలైజేషన్ వ్యాప్తంగా ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో సంపద సృష్టించడాన్ని హెచ్ఎస్‌బీసీ మల్టీ క్యాప్ ఫండ్ లక్ష్యంగా చేసుకుంది.

ఈ ఫండ్ కనీస వెయిటేజీని లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్స్ (ప్రతి దానిలోనూ కనీసం 25%) మరియు మిగిలిన 25% వరకూ తమకు అనుకూలమైన రీతిలో కేటాయింపులను ఈక్విటీ లేదా డెబ్ట్ సెక్యూరిటీలు మరియు మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చు.ఈ ఆకృతిని అనుసరించి ఈ ఫండ్ కు ప్రభావవంతమైన రీతిలో వైవిధ్యీకరణ అందించే సామర్థ్యం కూడా ఉంది.

ఎల్ అండ్ టీ ఏఎంసీ మరియు ఎల్ అండ్ టీ మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్‌ను హెచ్ఎస్‌బీఎస్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ఎస్‌బీసీ ఏఎంసీ) సొంతం చేసుకున్న తరువాత విడుదల చేస్తోన్న మొట్టమొదటి ఎన్ఎఫ్ఓ హెచ్ఎస్‌బీఎస్ మల్టీ క్యాప్ ఫండ్. హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్ ఇప్పుడు అధిక శాతం విభాగాలలో ఫండ్స్‌ను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ కింద మ్యూచువల్ ఫండ్స్ వర్గీకరణ మరియు హేతుబద్ధీకరణ నిబంధనలకనుగుణంగా అందిస్తుంది.

హెచ్ఎస్‌బీసీ ఏఎంసీలో 100% పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌ను హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కలిగి ఉంది.

నవంబర్ 25, 2022వ తేదీన వ్యాపార పని వేళలు ముగిసిన తరువాత (కంప్లీషన్ తేదీ), ఎల్ అండ్ టీ మ్యూచువల్ ఫండ్ పథకాలను హెచ్ఎస్‌బీసీ మ్యూచువల్ ఫండ్ (హెచ్ఎస్‌బీసీ ఎంఎఫ్)లో భాగం చేశారు మరియు హెచ్ఎస్‌బీఎస్‌సీ ఏఎంసీ మరియు దీని నామినీలు ఎల్ అండ్ టీ స్పాన్సర్లు మరియు దీని నామినీలు నుంచి ఎల్ అండ్ టీ ఏఎంసీ మొత్తం షేర్ క్యాపిటల్ సొంతం చేసుకున్నారు.

# ప్రసిద్ధ తెలుగు కవి పింగళి లక్ష్మీకాంతం



పింగళి లక్ష్మీకాంతం ప్రసిద్ధ తెలుగు కవి. రాయల అష్టదిగ్గజాలలో ఒకడైన పింగళి సూరన వంశానికి చెందినవారు . లక్ష్మీకాంతం అధ్యాపకుడిగా, నటుడిగా, కవిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు .

పింగళి లక్ష్మీకాంతం 1894, జనవరి 10 న కృష్ణా జిల్లా ఆర్తమూరులో జన్మించారు . ఈయన స్వగ్రామం చిట్టూర్పు. వీరి తల్లిదండ్రులు వెంకటరత్నం, కుటుంబమ్మ. ప్రాథమిక విద్యాభ్యాసం రేపల్లెలో పొందిన తరువాత మచిలీపట్నంలోని హిందూ ఉన్నత పాఠశాల, నోబుల్ కళాశాలలో చేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పట్టా పొందారు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రికి శుశ్రూష చేసి, సంస్కృతాంధ్రాలలో బాగా పఠించి వారి శిష్యులలో అగ్రగణ్యులయ్యారు.

నోబుల్ కళాశాలకు చెందిన పాఠశాలలో ఆంధ్ర పండితుడిగా పనిచేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన విభాగంలో కొంతకాలం పరిశోధన చేశారు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్తులోను, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోను ఆంధ్రాచార్యులుగా అధ్యక్షులుగా పనిచేసారు.

కాటూరి వెంకటేశ్వరరావుతో కలసి వీరు అంజనేయస్వామిపై ఒక శతకం చెప్పారు. వీరిద్దరు జంటకవులుగా ముదునురు, తోట్లవల్లూరు, నెల్లూరు మొదలగు చోట్ల శతావధానాలు చేశారు.

వీరు పాండవోద్యోగ విజయములు, ముద్రా రాక్షసము నాటకాలలో ధర్మరాజు, రాక్షస మంత్రిగా పాత్రలు చక్కగా పోషించి పేరుపొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులుగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వీరికి విశిష్ట సభ్యత్వం ఇచ్చి సత్కరించింది.

బందరు నోబుల్ హైస్కూలులో తెలుగు పండితుడుగా పనిచేసారు. మద్రాసు ఓరియెంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో పరిశోధకుడు గా చేశారు. 1931 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలుగు శాఖలో మొట్టమొదటసారిగా బి.ఏ, ఆనర్స్ కోర్సు ప్రారంభించిన సమయంలో అక్కడ లెక్చరర్‌గా చేరారు . క్రొత్త కోర్సులకు రూపకల్పన చేశారు . 18 సంవత్సరాల సర్వీసు అనంతరం 1949లో పదవి విరమించారు . ఈయన చేసిన పాఠ్య ప్రణాళికలే ఇతర సంస్థలకు మార్గదర్శకాలయ్యాయి. ఇతని బోధనల నోట్సులే సాహిత్య చరిత్ర, విమర్శలకు ప్రామాణికాలయ్యాయి. 1954 - 1961 మధ్యకాలంలో విజయవాడ ఆకాశవాణి కేంద్రం సలహాదారు గా ఉన్నారు. 1961 - 1965 మధ్యకాలంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులుగా ఉన్నారు. వీరు 1972 సంవత్సరం జనవరి 10 తేదీన పరమపదించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

## రియల్ మీ కొత్త ఎడిషన్ దాని నెంబర్ సిరీస్ రియల్ మీ 10 పరిచయం చేస్తుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత దేశంలో అతి వేగంగా ఎదిగే స్మార్ట్ ఫోన్ బ్రాండ్ రియల్ మీ , తన కొత్త స్మార్ట్ ఫోన్ రియల్ సిరీస్లో , రియల్ మీ 10 ప్రవేశ పెట్టినట్లు రియల్ మీ ఇండియా సీఈవో, వైస్ ప్రెసిడెంట్ మాధవ్ సేథ్ తెలిపారు. ఆధునీకరించిన టెక్నాలజీతో ఎన్నడూ చూడని ఫీచర్స్, పనితీరులో దీనికి ఎవరూ సాటి లేరన్నారు. రియల్ మీ నిరంతరాయంగా ఎక్కడా వెనక్కి తగ్గని ఫీచర్స్ తో ఈ కొత్త సంవత్సరం లో స్మార్ట్ఫోన్ వినియోగదారులకు మెరుగైన ఇంటరేక్షన్స్ ని అందిస్తుందన్నారు. మన నిబద్ధతతో యువతకు మెరుగైన టెక్నాలజీఇ సరసమైన ధరలకు అందిస్తుందన్నారు. ఈ విభాగంలో స్లిమ్ డిజైన్ అయిన రియల్ మీ 10 డిజైన్ ని పరిచయం చేశమన్నారు. ఇది శక్తివంతమైన మీడియా టెక్ హెలియో జీ99 ప్రాసెసర్ ని అందిస్తుందన్నారు. కొత్త విజన్ తో మెరుగైన పనితీరు అనేవి రియల్ మీ 10 వినియోగదారులకి అందిస్తుందన్నారు.

ఇది 40 శాతం మెరుగైన పనితీరుని ఇస్తుందన్నారు. అప్లికేషన్స్ సజావుగా సాగిపోయేలా త్వరగా లాంచ్ అయ్యేలా, ఎక్కువ ఫ్రేమ్ రేట్ ని మెరుగైన గేమింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. రియల్ మీ 10 ఫీచర్స్ ఈ విభాగంలో 33 వాట్స్ సూపర్ వి ఓ ఓ సి ఛార్జింగ్ను అందిస్తుందన్నారు. ఈ స్మార్ట్ఫోన్ ని కేవలం 28 నిమిషాలలో సుమారు 50 శాతం ఛార్జింగ్ ని అందిస్తుందన్నారు. ఇది పెద్ద 5000ఎంఏహెచ్ బ్యాటరీ తో పాటు మెరుగైన పవర్ సేవింగ్ మోడ్ ని అందిస్తుందని పేర్కొన్నారు. రియల్ మీ 10 అనేది నిరంతరాయ వాడుక ఎక్కువ గంటల సమయం వాడుక ని ఇస్తుందన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కాల్‌గేట్-పామోలివ్ డా వైఎస్ఆర్ చిరునవ్వు ప్రాజెక్టుతో నోటి ఆరోగ్య అవగాహన కొరకు చేతులు కలిపాయి

**నెల్లూరు, (విశాఖ సమాచారమ్):** దశాబ్దాలుగా, కాల్‌గేట్-పామోలివ్ (భారతదేశం) లిమిటెడ్ దేశంలోప్రతి పిల్లవాడు మరియు వారి కుటుంబం జీవితకాల ఖచ్చితమైన ఆరోగ్యకర చిరునవ్వుల హక్కు కలిగి ఉండేట్టు చేయడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రయాణాన్ని ముందుకు తీసుకువెళ్ళుతూ, కాల్‌గేట్-పామోలివ్ భారతదేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి డా వైఎస్ఆర్ చిరునవ్వు ప్రాజెక్టుతో నోటి ఆరోగ్య అవగాహనా కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించడానికి చేతులుకలిపింది. ఇది నేడు నెల్లూరులోని ఒక పాఠశాల నుండి ప్రారంభమౌతుంది, పిలలకి నోటి ఆరోగ్యంపైన విద్య అందించడానికి మరియు ప్రాగాకుకు "వద్దు" చెప్పె అవగాహన నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో కలసి కాల్‌గేట్-పామోలివ్ భారతదేశం పని చేస్తుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీ. కాకాని గోవర్ధన రెడ్డి, గౌరవనీయులు వ్యవసాయ శాఖా అమాత్యులు, కార్పరేషన్, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఆయన ప్రభా నరసింహన్ MD & CEO, కాల్‌గేట్-పామోలివ్ భారతదేశంతో కలసి దీప ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు మరియుబీ డా. సతీష్ రెడ్డీ - వైస్ ప్రెసిడెంట్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో పాటుగా ఈ ప్రారంభోత్సవంలో, జిల్లా విద్యాశాఖా అధికారి, నెల్లూరు, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రతినిథులు, అడ్మినిస్ట్రేషన్ మరియు పూనమ్ శర్మా - హెడ్ CSR మరియు భరణీయత, కాల్‌గేట్-పామోలివ్ భారతదేశం.

మిస్. విడదల రజని, గౌరవనీయులు ఆరోహ్య, కుటుంబ సంరక్షణ మరియు వైద్య విద్యా శాఖా అమాత్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నారు,"మన జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా, ఆంధ్రప్రదేస్ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్యాలను సాధించడానికి ఆరోగ్యసంరక్షణలో ప్రాథమిక మొదటి అడుగు సరైనదై ఉండాలని బలంగా నమ్ముతుంది.

## బ్రిటానియా మారీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్ 4.0

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** బ్రిటానియా మారి గోల్డ్ అందుబాటులోకి తీసుకు వచ్చిన మై స్టార్టప్ క్యాంపెయిన్ మూడు సీజన్లు విజయవంతంగా పూర్తి కాగా, భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు వారి వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించేందుకు అనువుగా వారికి ఆర్థిక మరియు కౌశల్యాభివృద్ధిని అందిస్తోంది. ఎన్ఎస్‌డిసి (%చీూణజ%)సహకారంతో సీజన్ 2 క్యాంపెయిన్ 10,000 గృహిణులకు కమ్యూనికేషన్ కౌశల్యాలు, ఆర్థిక సాక్షరతను సమాచార, కమ్యూనికేషన్ సాంకేతికత ద్వారా అందించి, సహకారాన్ని అందించడమే కాకుండా సామాజిక మరియు ఆర్థిక సాధికారతకే మైక్రో ఎంటర్‌ప్యూనరియల్‌కు కావలసిన కౌశల్యాలను అందించింది. తన సీజన్ 3లో బ్రిటానియా మారి గోల్డ్ మై స్టార్టప్ క్యాంపెయిన్ గృహిణులకు వారి వ్యాపారాలను విస్తరించేందుకు ఇంటర్నెట్ వినియోగాన్ని అలవర్చుకునేందుకు సహకరించింది. మామ్‌ప్రెస్సోతో కలిసి నిర్వహించిన ఇండియన్ హెూమ్ మేకర్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రిపోర్ట్ 2021 ప్రకారం తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించేందుకు ఆసక్తి కలిగిన 77% మేర గృహిణులు ఈ ప్రయాణంలో సాంకేతికత ప్రముఖ సాధనంగా పరిగణించారు.

సీజన్ 4 ప్రముఖ అంశాలలో ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరికీ వ్యాపార సాక్షరత కార్యక్రమం గూగుల్ అందిస్తున్న ఉమెన్ విల్ కార్యక్రమం ప్రయోజనాలను అందుకునేందుకు అవకాశం లభిస్తుంది.

బ్రిటానియా మారి గోల్డ్ మైస్టార్టప్ పోటీ 4.0 ప్రారంభం గురించి బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అమిత్ దోషి మాట్లాడుతూ, "బ్రిటానియా మారి గోల్డ్ పలు దశాబ్దాల నుంచి భారతీయ గృహిణులతో ఆత్మీయ బాంధవ్యాన్ని కలిగి ఉంది. మారి గోల్డ్ మై స్టార్టప్ కార్యక్రమం మూడు విజయవంతమైన సీజన్‌లను నిర్వహించినందుకు మేము గర్విస్తున్నాము.

# ఆర్థిక మాంద్యం ఎఫెక్ట్: ఉద్యోగస్తులకు రిలీఫ్ దక్కుతుందా..?



**ఢిల్లీ:** 2022-23కు ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ వాస్తవానికి వేతన జీవులను నిరుత్సాహపరిచింది. కరోనాతో అప్పటికే ఆర్థికంగా చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు బడ్జెట్ పరంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని అప్పట్లో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. అయితే ఈ సారి బడ్జెట్‌పై ఉద్యోగులు మంత్రి నిర్మలా సీతారామన్ పై భారీ ఆశలు పెట్టుకున్నారు. మరి మంత్రివర్యులు వేతనజీవులపై కనికరిస్తుందా. ఆర్థికమాంద్యం కూడా ఉంటుందన్న విశ్లేషణలు వినిపిస్తుండటంతో కేంద్రం ఎలాంటి చర్యలకు దిగుతోందనేది ఆసక్తికరంగా మారింది.

ఆర్థిక మాంద్యం ఎఫెక్ట్ ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. అయితే నిర్మలమ్మ బడ్జెట్ ఈ సారి చాలా కీలకం కానుంది. 2023-24కు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనుంది కేంద్రం. మరి బడ్జెట్‌లో అన్ని వర్గాల వారిని కేంద్రం ఆకట్టుకుని ఆకర్షించగలదా అనే చర్చ ప్రారంభమైంది. గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వేతన జీవులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కేంద్రం కూడా కరోనాతో వేతన జీవులకు పెద్ద బెనిఫిట్స్ ఇవ్వడం లేదంటూ స్పష్టం చేసింది. ఈ సారి ఆర్థికమాంద్యం కూడా దండెత్తుతుండటంతో వేతన జీవుల ఆశలు నిరాశే అవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సారి కేంద్రం దీన్ని సాకుగా చూపే ఛాన్సెస్ ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే టాక్స్ ఎక్స్‌పెర్ట్స్ మాత్రం 2023-24 బడ్జెట్‌లో ఒక ఉద్యోగి స్థూల జీతంపై స్టాండర్డ్ డిడక్షన్‌లో పెంపు ఉండాలని సూచిస్తున్నారు. అంతేకాదు వేతన జీవులకు పన్ను ప్రోత్సాహకాలు ఇవ్వాలంటూ నిపుణులు సూచిస్తున్నారు.

పెరిగిన ధరలు కరోనా తర్వాత ఆఫీసులు తిరిగి తెరుచుకోవడంతో ప్రస్తుతం అన్ని రంగాల్లో ధరలు పెరిగాయి. ఉదాహరణకు రవాణా ఛార్జీలు, అద్దెతో పాటు ఇతరత్రా ఛార్జీలు కూడా పెరిగాయి. కరోనా కొనసాగుతుందనే భావనతో చాలా కంపెనీలు తమ ఉద్యోగస్తులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వడంతో చాలామంది నగరాల్లోని తమ ఇళ్లను ఖాళీ చేసి సొంతూళ్లకు వెళ్లిపోయారు. తిరిగి కరోనా కంట్రోల్ కావడంతో ఉద్యోగస్తులను ఆఫీసులకు వచ్చి పనిచేయాలని ఆయా కంపెనీలు డిసైడ్ అయ్యాయి.దీంతో వారంతా మళ్లీ నగరాలకు చేరుకున్నారు. వారు ఉండేందుకు ఒక ఇళ్లను అద్దెకు తీసుకుని అధిక అద్దెలు చెల్లిస్తున్నారు.ఈ క్రమంలోనే ఇంటి అద్దె నుంచి కూరగాయలు, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో స్టాండర్డ్ డిడక్షన్ పెంచాలని ఉద్యోగస్తులు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు.

స్టాండర్డ్ డిడక్షన్ అంటే ఏంటి..? అన్ని పన్ను మినహాయింపులు పన్ను చెల్లింపుదారుని నిర్దిష్ట ఖర్చులపై ఉపశమనం పొందేందుకు వీలుగా ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలనే స్టాండర్డ్ డిడక్షన్ అని పిలుస్తారు. జీతం పొందే వ్యక్తులకు రవాణా భత్యం, మెడికల్ అలవెన్సులకు బదులుగా రూ.40వేలు స్టాండర్డ్ డిడక్షన్ కింద 2018-19 కేంద్ర బడ్జెట్‌లో తిరిగి ప్రవేశపెట్టింది. అంతకుముందు తాము చెల్లించే పన్నులో నుంచే ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ కింద రూ.19200, మెడికల్ అలవెన్స్ కింద రూ.15000 క్లెయిమ్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇది మొత్తంగా రూ.34,200గా ఉన్నింది. ఆ తర్వాత వరుసగా రెండు బడ్జెట్‌లలో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.40వేలు, రూ.50వేలకు పెంచడం జరిగింది. ఇలా పెంచడంతో పన్ను చెల్లింపుదారు యొక్క మొత్తం పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గిస్తుంది. తద్వారా పన్ను భారం తగ్గుతుంది. ఒక ఉద్యోగి స్థూల జీతం (%ప్రతీశీం ఖ్శ్రీఖతీఎ%)నుంచి తీసివేయబడుతుంది.ఈ మొత్తం స్టాండర్డ్ డిడక్షన్ సంబంధించిన ఖర్చులకు ఎలాంటి రుజువులు పొందపర్చాల్సిన అవసరం లేదు.

ఉద్యోగస్తులకు రిలీఫ్ దక్కుతుందా..? ఇక మధ్యతరగతి వారికి వ్యక్తిగత ఆదాయపు పన్ను రేటు గత మూడేళ్లుగా మారలేదు.మునుపటి సంవత్సరంలో, ప్రభుత్వం 'సరళీకృత పన్ను విధానం'ను ఒక ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టింది.ఇందులో పన్ను రేట్లు తగ్గించినప్పటికీ ఒక ఉద్యోగస్తుడు పొందాల్సిన చాలా డిడక్షన్స్ మరియు మినహాయింపులను ఇచ్చేందుకు కేంద్రం నిరాకరించింది.నగదు ప్రవాహాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం కనీసం తక్కువ-ఆదాయ వర్గానికి స్పష్టమైన పన్ను తగ్గింపును ఈ సంవత్సరం ప్రకటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం వల్ల ఒక ఉద్యోగి టేక్-హోమ్-పే మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే కొన్ని మినహాయింపులను ఉద్యోగులు క్లెయిమ్ చేయలేరని చెబుతున్నారు. మొత్తానికి 2023-24 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఏమేరకు ఉద్యోగస్తులకు రిలీఫ్ ఇస్తుందో అనే అంశం చాలా ఆసక్తికరంగా మారింది.

# చలి తీవ్రత తో గుండె.. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా 98 మంది మృతి



**న్యూఢిల్లీ:** ఈ శీతాకాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చలి చంపేస్తోంది. భారత్ లోని పలు రాష్ట్రాల్లో ఉదయం ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోతున్నాయి. ఉదయం 10 గంటలైనా భానుడు కన్పించని పరిస్థితులు నెలకొంటున్నాయి. మంచు కారణంగా ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు వృద్ధులు.. చిన్నారులు చలికి గజగజ వణికిపోతున్నారు. అస్తమా.. శ్వాసకోశ సమస్యలతో ఉన్నవారు చలి కారణంగా మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే పలువురు అనారోగ్య బారిన పడుతూ ఆస్పత్రుల పాలవుతున్నారు. కాగా గత ఐదు రోజుల్లోనే కాన్పూర్లో గుండె.. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా 98 మంది మృతి చెందాడం ఆందోళనను రేపుతోంది.కాన్పూర్లోని లక్ష్మీపత్ సింఘానియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ కార్డియాక్ సర్జరీ విడుదల నివేదిక ప్రకారంగా వివరాలిలా ఉన్నాయి. గత వారంలో 723 మంది గుండె సంబంధిత రోగులు ఆస్పత్రిలో అత్యవసరంగా చేరారు. వీరిలో 98 మంది మృతి చెందినట్లు వెల్లడించారు. 44 మంది ఆస్పత్రిలో మరణించగా 54 మంది చికిత్సకు ముందే మృతిచెందినట్లు వెల్లడించారు.

తీవ్రమైన జలుబు లక్షణాలతో బాధపడుతున్న 14 మంది రోగులు శనివారం గుండెపోటుతో మరణించారు. అలాగే హార్ట్ డిసీజ్ ఇన్స్టిట్యూట్లో చికిత్స పొందుతూ మరో ఆరుగురు మృతిచెందగా ఇన్స్టిట్యూట్లో 8మంది చనిపోయినట్లు పేర్కొన్నారు. నగరంలోని ఎస్పీఎస్ హార్ట్ ఇనిస్టిట్యూట్లోనే గడిచిన 24 గంటల్లో 14 మంది రోగులు మృతి చెందాడం గమనార్హం.

ప్రస్తుతం హార్ట్ డిసీజ్ ఇన్స్టిట్యూట్లో 604 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. వీరిలో 54 మంది కొత్త రోగులు కాగా 27 మంది పాత రోగులు ఉన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో చలి నుంచి రోగులకు రక్షణ కల్పించాలని కార్డియాలజీ డైరెక్టర్ వినయ్ కృష్ణ సిబ్బందికి సూచించారు.ఇదే విషయంపై లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ అధ్యాపకుడు ఒకరు మాట్లాడుతూ ఈ చలిలో వచ్చే గుండెపోటు కేవలం వృద్ధులకే పరిమితం కాదన్నారు. యుక్త వయస్సున్న వారికి సైతం గుండెపోటు వచ్చే సందర్భాలు ఉన్నాయని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు వెచ్చగా ఉండే ప్రాంతంలో ఉండాలన్నారు. అనవసరంగా చలిలో బయట తిరగవద్దని సూచించారు.

# స్పందనకు 151 వినతులు



విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 151 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 77 ఉన్నాయి. డి.ఆర్.డి.ఎ కు 28, హౌసింగ్ కు 8, మున్సిపల్ శాఖ కు 7, వైద్య శాఖ కు 13, మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు . పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. స్పందన లో అందిన వినతులు పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

**ఆర్మీ లో ఉద్యోగాలిప్పిస్తామంటూ యువతకు టోకరా::**

ఆర్మీలో యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ వేశాల కుమార స్వామి అనే వ్యక్తి ఒక్కొక్కరి నుండి లక్ష నుండి 3 లక్షల వరకు సొమ్మును రాబట్టుకొని పరారైనట్లు డి.వై.ఎఫ్.ఐ ప్రతినిధులు స్పందన లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. రక్ష డిఫెన్సె అకాడమీ అనే సంస్థ లో 160 మంది తో ర్యాలీ నిర్వహించి, ర్యాలీ లో ఎంపికైన వారికి ఉసిజిట కోచింగ్ అని చెప్పి జాయిన్ చేసుకున్నారని, తర్వాత ఉద్యోగం కోసం డబ్బులు దండుకొని అకాడమీ ని మూసివేసి పారిపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగం ఇస్తానని అగ్రిమెంట్ కూడా ఇచ్చాడని, ఉద్యోగం రాణి యెడల డబ్బు తీరి చెల్లిస్తామని రాసి ఇచ్చాడని, డబ్బు తిరిగి ఇవ్వమని అడుగితుంటే కోర్ట్ లో కేస్ వేశాడని కలెక్టర్ ముందు తెలిపారు. కుమార స్వామి వరంగల్ అడ్రస్ ఇచ్చాడని, ఆయన పై క్రిమినల్ కేస్ పెట్టించి, డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ దరఖాస్తును పోలీస్ శాఖకు ఎండార్స్మెంట్ వేసి తగు చర్యలు చేపట్టాలన్నారు.

# సంక్రాంతికి ఖాళీ అవుతున్న హైదరాబాద్: బస్సులు, రైళ్ళు రష్



సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లే వాళ్లతో హైదరాబాదులోని బస్ స్టాండ్ లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడతాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు హైదరాబాద్ లో సెటిల్ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు తమ తమ స్వగ్రామాలకు వెళ్తారు. ఈ క్రమంలో సొంతూరికి వెళ్లే ప్రయాణికులతో ప్రస్తుతం నగరంలో ప్రయాణాల సందడి కనిపిస్తుంది. ఇప్పటికే జోరుగా ప్రయాణాలు కనిపిస్తుండగా, మరో రెండు రోజుల్లో ప్రయాణాల హడావిడి పీక్స్ కు చేరుతుందని తెలుస్తుంది.

సంక్రాంతి పండుగ రద్దీ.. బస్సులు, రైళ్ళలో విపరీతమైన రద్దీ సంక్రాంతి పండుగ సందర్భంగా ఉండే రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకమైన రైళ్లను, ప్రత్యేక బస్సులను ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఈ సంవత్సరం కూడా ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రోజువారి సర్వీసులలో సీట్లన్నీ నిండిపోవడంతో, ప్రత్యేక బస్సుల్లో కూడా రద్దీ కొనసాగుతోంది. ఆర్టీసీ పెట్టిన ప్రత్యేక బస్సులు మాత్రమే కాకుండా ప్రైవేటు బస్సులలో సైతం ప్రస్తుతం రద్దీ కనిపిస్తుంది.

హైదరాబాద్ నుండి 4233 ప్రత్యేక బస్సులను పెట్టిన ఆర్టీసీ హైదరాబాద్ నుండి విజయవాడకు, హైదరాబాద్ నుండి వరంగల్ కు, హైదరాబాద్ నుండి నిజామాబాద్ కు, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు, హైదరాబాద్ వయా కర్నూలు వయా బెంగళూరుకు, హైదరాబాద్ నుండి విశాఖపట్నం కు వెళుతున్న బస్సులలో విపరీతమైన రద్దీ ఉంది. హైదరాబాద్ నుంచి వేరు వేరు ప్రాంతాలకు వెళ్లే 3500 బస్సులకు అదనంగా మరో 4233 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ సిద్ధం చేసింది. ప్రస్తుతం నడుస్తున్న 500 బస్సులతో పాటుగా ప్రత్యేకంగా మరో 1850 బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేసింది.

ప్రైవేట్ బస్సుల్లో ఛార్జీల బాదుడు, ప్రత్యేక రైళ్ళలోనూ కొనసాగుతున్న రద్దీ ప్రతి రోజూ నాలుగు వేల నుండి ఐదు వేల బస్సులు నడపడానికి ప్రైవేట్ ఆపరేటర్లు కూడా కుస్తీ పడుతున్నారు. ఇక సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో ప్రైవేటు బస్సుల వాళ్ళు ఛార్జీలను అమాంతం పెంచేశారు. ఆర్టీసీ బస్సులలో ఛార్జీలు యథాతథంగా ఉండగా, ప్రైవేటు బస్సుల్లో మాత్రం రెండు మూడింతలు చార్జీలను పెంచి వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. ఇప్పటికే సంక్రాంతికి 18 ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేసి నడిపిస్తుంది రైల్వే శాఖ. ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు మరింత రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో తదనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉంది.

సంక్రాంతికి హైదరాబాద్ నుండి సొంతూళ్ళకు వెళ్ళే వారి సంఖ్య ఎంతంటే సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక హైదరాబాద్ నగరం నుండి సుమారు 12 లక్షలకు పైగా సొంతూళ్లకు వెళ్లే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సొంత ఊళ్లకు వెళ్ళే వాళ్ళతో హైదరాబాద్ నగరం సంక్రాంతికి నిర్మానుష్యంగా మారుతుంది. ఈ మేరకు వారి ప్రయాణాలకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా అదనపు బస్సులను పెట్టి తగిన ఏర్పాట్లు చేశారు. మొత్తంగా చూస్తే సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరం ఖాళీ అవుతుండగా, సొంతూళ్లకు వెళ్లడానికి రెడీ అయిన ప్రయాణికులతో బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఛార్జీల బాదుడు పట్ల అసహనం వ్యక్తం చేస్తూనే ప్రయాణికులు తమ తమ సొంత ఊర్లకు వెళ్తున్నారు.

# కాలుష్య నియంత్రణకు సహకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం ప్రజా రవాణా అయిన ఏపీఎస్ఆర్టీసీలో తమ క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "స్పందన", "డైలీ యువర్ మేయర్" కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలు ముగించుకొని ప్రజా రవాణాలో తమ క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని, నియంత్రణకు నగర ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల యాజమాన్యం, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, నా ఉద్యోగులు సహకరించి వారంలో ఒక్క రోజు ప్రజా రవాణానే ఉపయోగించినట్లయితే కొంతవరకు కాలుష్యాన్ని నియంత్రించగలుగుతామని తెలిపారు.




# పార్వతీపురంలో సంకల్ప యాత్ర సంబరాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పార్టీ శ్రేణులుపార్వతీపురం వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సమక్షంలో ఎమ్మెల్యే మండల, పట్టణ అధ్యక్షులు చేతులు మీదుగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించి, ముడున్నరెళ్ళ పాలనను గుర్తు చేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రతిపక్షంలో ఉండగా 2017 నవంబర్ నెలలో ఇడుపులపాయ వద్ద చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర సుదీర్ఘంగా సాగి 3,648 కిలో మీటర్లు నడిచి 2019 జనవరి 9న ఇచ్చాపురం వద్ద ముగించి సరిగా నేటికీ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో గౌరవ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి పార్టీ కార్యాలయం వద్ద అందరి సమక్షంలో ఎమ్మెల్యే మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు వారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఒకరికి ఒకరు తినిపించుకుని ఆనాటి ప్రజాసంకల్పయాత్ర విశేషాలను పంచుకుంటూ ఈ మూడున్నర ఏళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాలు పథకాల ద్వారా సాధించిన సంక్షేమ పాలన ప్రగతిని అభివృద్ధినీ మరొక సారి గుర్తు చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జోగారావు మాట్లాడారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాటి సంక్షేమ పాలన కన్నా మిన్నగా నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతున్న ఈ జనరంజక పాలనకు బీజం వేసిన నాటి పాదయాత్ర స్ఫూర్తిని ప్రజలందరికీ మరోసారి గుర్తు చేస్తూ పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ఈరోజు పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటుగా కేక్ కటింగ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తెలిపారు. నాడు 2014 నుంచి 2019 వరకు సాగిన టిడిపి



ప్రభుత్వ చీకటి పాలనకు నిరసనగా ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు అప్పటి ప్రత్యక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర సుదీర్ఘకాలంగా 3648 కిలోమీటర్లు నడిచి కోట్లాదిమంది ప్రజలను కలుసుకొని వారి కష్టసుఖాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పథకం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే కాకుండా ఈనాడు చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించడమే కాకుండా దేశంలోనే మన రాష్ట్రం ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన మూడున్నర ఏళ్ల పరిపాలన కాలంలో రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కొరకు గతంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం చేస్తూ 26 నూతన జిల్లాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి జిల్లా కేంద్రానికి ఒకటి వైద్య కళాశాలను కూడా మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఆర్థిక భారంతో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మబడి అనే బృహత్తర పథకం తీసుకొచ్చి ప్రతి తల్లి ఖాతాలో 15 వేల రూపాయలు జమ చేసి విద్యాభివృద్ధికి ఎంతగానో ప్రభుత్వం కృషి చేస్తుందని, అలానే నాడు నేడు కార్యక్రమంలో విద్యా వ్యవస్థ వైద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తూ స్కూళ్లను మరోపక్క ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అదే కాకుండా గతంలో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు ఒకేసారి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామాల్లోని పరిపాలన సాగించే విధంగా ప్రభుత్వ సేవలు ప్రజలు ముంగిడికే తీసుకువచ్చి నేడు మన రాష్ట్ర సచివాలయం వ్యవస్థ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలుస్తుంది అని తెలిపారు.

ఇదే కాకుండా వైయస్ జగన్ మానస పుత్రిక అయిన వాలంటీర్ వ్యవస్థను అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలకు పైబడి వాలంటీర్లను నియమించి ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ చొప్పున వారి భాగోగులు చూసుకొనీ, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చే గొప్ప వ్యవస్థను ప్రవేశపెట్టి నేడు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు నేరుగా ప్రజలకి అందుతున్నాయి అంటే ఆ ఘనత మన వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలి అని, రాష్ట్రం ప్రగతి పథంలో పయనించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రజా రంజక పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని వచ్చే 2024 ఎన్నికల్లో కూడా ప్రజలు బ్రమ్మరథం పట్టి మళ్ళీ సీఎం గా గెలిపించుకుంటారని 175కి 175 నియోజకవర్గాల్లో వైసీపీ విజయకేతనం ఎగరవేస్తుందని నమ్మకంతో ప్రజలకు మరింత చేరువుగా ప్రజా సేవలను మరింత విస్తృతం చేస్తూ నిరంతరం ప్రజల్లోనే తామందరం గడపడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు వైసిపి సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండల చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్ చైర్మన్ ఇండుపూరు గుణేశ్వరరావు, మూడు మండలాల జడ్పీటిసి సభ్యులు బలగా రేవతమ్మ, మామిడి బాబ్జి, అలజంగి రవికుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, బెవర హేమలత, సిద్ధ జగన్నాథ రావు, పూడి శంకరరావు, తొడబండి సూర్యనారాయణ, పరువాడ విజయలక్ష్మి, పట్టణ పార్టీ మరియు మూడు మండలాల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్ బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏఎంసి చైర్పర్సన్ ఎం భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ వి శంకర్రావు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, పిఎసిఎస్ చైర్మన్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రహారం భూముల వివాదంపై వినతిపత్రం



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని అగ్రహారం భూ వివాదంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం లో డిప్యూటీ తాసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇటీవల కాలంలో కత్తిపూడి వెళ్లే మార్గంలో అగ్రహారం కోర్టు కింద ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కావడం జరిగిందంటూ మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా సంబంధిత అధికారులు తక్షణం ఆ భూమి ఎవరు కబ్జా చేశారు ఎవరు విక్రయించారు అనే విషయాలను సమగ్రంగా విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రభుత్వ భూమిని క్రయ విక్రయాలుజరిపిన వారిపై ఎవరినైనా సరే చర్యలు తీసుకోవాలని అలాగే ఒక ప్రభుత్వ ఉద్యోగి సోషల్ మీడియాలో తన ఆవేదన వ్యక్తం చేస్తూ మా యొక్క భవిష్యత్తు మనుగడ ప్రమాదంలో ఉందని ఆ ఉద్యోగి సోషల్ మీడియాలో చెప్పడం జరిగిందన్నారు ఆ ఉద్యోగికి రక్షణ కల్పించాలని అసలు ఆ భూమి ఎంత కబ్జాకు గురి ఎంత జరిగింది సంబంధిత అధికారులు ఎంక్వైరీ చేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కోనేటి రాజు జి వీరబాబు కే చిన్న పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అధికారులపై జేపీ విమర్శ



ప్రజాస్వామ్యంలో చట్టాలు అమలు చేయడమే ప్రభుత్వాలకు శిరోధార్యం కావాలని లోక్ సత్తాపార్టీ వ్యవస్థాపకులు డా.జయప్రకాష్ నారాయన్ అన్నారు. ఈ రోజు స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని జరిగిన భూనిర్వాసితులతో జయప్రకాష్ నారాయణ ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు అధ్యక్షత వహించారు. ప్రభుత్వాలు , అధికారులు చట్టాలను అమలు చేయకుండా ఉల్లంఘించడం నేర సమానమని జేపీ అన్నారు. ఏ ప్రాజెక్ట్ కోసం ఐతే భూమిని సేకరిస్తారో ఆ ప్రయోజనం కోసం భూమిని వినియోగించు కోలేక పోతే అట్టి భూమిని ఆ రైతులకే తిరిగి ఇవ్వాలని అడ్డు చెప్పరాదని ఆయన అన్నారు. చిత్తశుద్ధితో రైతులకు న్యాయం అందించడం కోసం ప్రజాసంఘాలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ఒక ఎకరం కావాల్సి ఉంటే రెండు ఎకరాలు సేకరించి అవసరానికిపోను మిగతా ఎకరం అభివృద్ధి పరిచి భూనిర్వాసితులకు అందజేయాలని జేపీ సూచించారు. చట్టాలు అమలుచేయడంలో అధికారులు చట్టాలను ఉల్లం ఘించకుండా పటిష్టంగా అమలు బాధ్యత అధికారులదేనని జేపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాజెక్ట్ ల కింద భూములు, ఇండ్లు, ఉపాధి కోల్పోయిన నిర్వాసితులు పాల్గొనగా జేపీ సూచన మేరకు రాష్ట్రంలోని భూనిర్వాసితుల సమస్యలు - పరిష్కారాలపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మణపల్లి ప్రకటించారు. సభ్యులుగా హాయాతుద్దిన్, నర్సింహారెడ్డి, బద్దం రాజీ రెడ్డి, మారుతి రావు, రాజ గోపాల్ రావులు ఉంటారని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ , తీగాలపల్లి రంగాచారి, కారుమంచి గణేష్, శివరామ కృష్ణ, వంగాల రంగా చారి, వీరేష్, మహేందర్, మల్లన్నసాగర్, అంతగిరి, గౌరెల్లి, రంగనాయక సాగర్, కొండ పోచమ్మ, దేవాదుల, దిండి, జాతీయ రహదారుల భాదితులు భూమయ్య, దుర్గారెడ్డి, శ్రీనివాసు, గడీల రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాసు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వచ్చారు- పరిష్కారం పొందారు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో బత్తిలి స్వయం సహాయక సంఘాలకు గ్రామీణ వికాస్ బ్యాంకు నందుగల అక్కౌంట్లను బ్లాకు చేసారని కలెక్టరుకు అర్జీ అందజేయగా లీడ్ బ్యాంకు మేనేజరు జె.ఎల్.ఎన్.మూర్తి తో మాట్లాడి బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీచేసి బ్యాంకు అక్కౌంట్లను వెంటనే పునరుద్దరించారు. స్పందనలో వచ్చిన అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ లతో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.

స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ధరఖాస్తులను స్పందన యాప్ లో పరిశీలించగా 31 అర్జీలు పెండింగులో ఉన్నాయని, 68 ఆర్జీలు అధికారులు ఇంకా అధికారులు చూడలేదని, అర్జీలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అత్యవసరపరిస్థితులలో తప్ప అధికారులు సెలవుపై వెళ్లినపుడు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సెలవు సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సమావేశాల వివరాలను తెలియజేయాలని తెలిపారు. బడిమానివేసిన వారి వివరాలను విద్యాశాఖ, పౌష్టికాహార లోపం గల పిల్లలవివరాలను ఐ.సి.డి.ఎస్. పంపించాలని తెలిపారు. పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, దానిని పర్యవేక్షించేందుకు భాద్యులను నియమించాలన్నారు. గురువారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్సుకు కావలసిన సమాచారాన్ని వెంటనే సిద్దంచేయాలని, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా గణాంకాలను రాష్ట్రస్థాయిలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

స్పందన కార్యక్రమంలో 119 అర్జీలు వచ్చాయి.

కురుపాం మండలం సొబ్బ గ్రామస్తులు ఎ.శశిరేఖ మరియు గ్రామస్తులు పాలంగూడ నుండి సొబ్బ గ్రామం వరకు 1.50 కిలోమీటర్లు దూరం రోడ్డు సక్రమంగా లేనందున ప్రజల ఇబ్బందికి గురవుతున్నారని కావున బీటీ రోడ్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.కురుపాం మండలం కొత్తూరుగూడ గ్రామంలో 20సంవత్సరాలుగా నివసిస్తున్నామని గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందున రవాణా సౌకర్యానికి చాలాయిబ్బందులు పడుతున్నామని కావున పనసభద్ర నుండి చింతలకోరిడి గ్రామం వరకు కొత్తరోడ్డు మంజూరు చేయాలని ఎ.రామారావు,ఇతరులు వినతి పత్రం అందజేశారు.కురుపాం మండలం భద్రాపురం గ్రామంలో 30సంవత్సరాలుగా జీవిస్తున్నామని గ్రామానికి రోడ్డు మరియు బ్రిడ్జి లేనందువలన వర్షాకాలంలో వరదవచ్చి గ్రామానికి రాకపోకలు బంద్ అవుతున్నాయని, నిత్యావసరసరుకులు తెచ్చుకోవడానికి, వైద్య సదుపాయానికి చాలా ఇబ్బందిగా ఉన్నదని కావున పనసభద్ర జంక్షన్ నుండి శలగమాను గూడ వరకు రోడ్డు మరియు బ్రిడ్జ్ మంజూరు చేయాలని కే.శివ మరియు ఇతరులు అర్జీ సమర్పించారుకురుపాం మండలం కురుపాం గ్రామం నకు చెందిన కె.శివగోవిందరావు తోటపల్లి నుండి గుణుపూర్ మెయిన్ రోడ్డువిస్తరణలో గతంలో జరిగిన పొరపాట్లను సవరించాలని వినతి పత్రం అందజేశారు.పార్వతీపురం పట్టణానికి చెందిన ఎస్.చంద్రకళ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు అర్హత వయసు కాల పరిమితి నాలుగు సంవత్సరాలకు పెంచాలని వినతి పత్రం అందజేశారు.మక్కువ మండలం శ్రీబిల్లిపెద్దవలస గ్రామానికి చెందిన సిహెచ్.వరహాలమ్మ తనకు చెందిన భూమిని వేరే వాళ్ళు ఆక్రమణ చేసి ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.సీతానగరం గాయత్రి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుకుని పాసైన విద్యార్థులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రి లో క్లినికల్ ట్రైనింగ్ పర్మిషన్ కొరకు దరఖాస్తు అందజేశారు.

గుమ్మలక్ష్మీపురం మండలం కీసారి గ్రామంలో ఉన్న చెక్ డ్యాం వర్షాలకు కొట్టుకుపోయినదని, కావున దాన్ని బాగుచేయించాలని గ్రామ సర్పంచ్ పి.ముసురు మరియు గ్రామస్తులు కోరారు.గుమ్మలక్ష్మీపురం మండలం కీసారి గ్రామానికి ఎటువంటి మౌళిక సదుపాయాలు లేవని ప్రభుత్వపథకాలు అమలుచేసి గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేయాలని గ్రామ సర్పంచ్ పి.ముసురు, ఇతర గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.కురుపాం మండలం పెళ్లివలస గ్రామానికి చెందిన జి.సుగుణాకర రావు పాత సదరం సర్టిఫికెట్ రద్దు చేసి కొత్త సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.విభిన్న ప్రతిభావంతులకు కలెక్టరు కార్యాలయంలో సెల్లారు హాలు నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అయిదు అర్జీలు అందజేశారు.

సాలూరు మండలం జోగిరాం గ్రామంనకు చెందిన తెంటు నరశింహం వినికిడియంత్రం మంజూరుచేయాలని కోరారు. పార్వతీపురం పాతబెలగాం నకు చెందిన పాలకొల్లురాజు ట్రై సైకిలు మంజూరు చేయాలని అర్జీ అందజేసారు. గరుగుబిల్లి గ్రామానికి చెందిన పోతనపల్లి చంటి, పాటూరి హేమప్రసాద్, చింతాడ సురేష్ స్వయం ఉపాధి ఏర్పాటుచేసుకొనుటకు అవసరమైన వ్యక్తిగతరుణం మంజూరు చేయించవలసినదిగా కోరారు. విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషను ద్వారా పాలకొండమండలం కొండాపురం గ్రామానికి చెందిన నల్లబారికి చంద్రశేఖర్ కు ముప్పదివేలరూపారులు విలువచేసే లాప్ టాప్ జిల్లా కలెక్టరు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో, జిల్లా విధ్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి, (విశాఖ సమాచారం) స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులకు సమాధానం స్పష్టంగా తెలియజేయాలన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఫిర్యాదులకు కొన్ని శాఖల నుండి స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం మూలంగా అర్జీదారులు తిరిగి మళ్ళా దరఖాస్తు చేస్తున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా దరఖాస్తు స్వీకరించారు. డిఆర్ఓ దివ్యాంగుల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకున్నారు. స్పందన కార్యక్రమానికి 162 అర్జీలు వచ్చాయి.

## రైతు సేవా కేంద్రాలకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ ఆగ్రోస్ జిల్లా మేనేజర్ పి.చంద్రశేఖర్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ మండలానికి ఒక ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచే వ్యవసాయ పరి కరాలు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను విక్రయించ వలసి ఉంటుందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ పట్టభద్రులు ఈనెల 13 తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు ఆగ్రోస్ జిల్లా మేనేజరు వారిని సంప్రదించాలని, సందేహాలుంటే 95509 22465, 8658990258 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

# 108 వాహనాల సేవా లోపంపై జనసేన ఆవేదన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 108 వాహనాలు అత్యవసర పరిస్థితులకు అందుబాటులో ఉండటం లేదని జనసేన పార్టీ నాయకులు అన్నారు.

సోమవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను కలిసిన ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, మండల శరత్ కుమార్ తదితరులు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో పిలిచిన వెంటనే 108 వాహనాలు రావడం లేదని, ఆలస్యం అవుతుందంటూ, వాహనాలు అందుబాటులో లేవంటూ సమాధానాలు వస్తున్నాయన్నారు. దీనికి ప్రధాన కారణం పార్వతీపురం, సాలూరు తదితర ప్రాంతాల నుండి విజయనగరానికి రిఫరల్ కేసులు తీసుకెళ్లేందుకు 108 వాహనాలు వాడటమే అన్నారు ఆయా రిఫరల్ కేసులకు పార్వతీపురం, కొమరాడ, చినమేరంగి, సీతానగరం తదితర మండలాలకు చెందిన వాహనాలను వినియోగిస్తుండడంతో, ఆయా ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వాహనాలు అందుబాటులో ఉండటం లేవన్నారు.

ఆయా మండలాలకున్న ఒక్క వాహనం విజయనగరం రిపోర్టర్లకు వెళ్లడం వల్ల ఆయా ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండటం లేదన్నారు ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ప్రసకాలకు సంబంధించి వాహనాలు అందుబాటులో లేక



ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రిఫర్లకు వేరే వాహనాలు ఏర్పాటు చేసి వాటిని విజయనగరం పంపించి, 108 వాహనాలు అత్యవసర సేవలకు పరిమితం చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తున్నామని, ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి దేశం గర్వించదగ్గ బృహత్తర కార్యక్రమం 'ఫ్యామిలీ ఫిజీషియన్' కాన్సెప్ట్కు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖా మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం వివిఎమ్ఆర్డీఏ ఎరీనా లో రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి.కష్ణబాబు తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ ఆరు జిల్లాల ( విశాఖపట్నం, అనకాపల్లి , ఎఎస్సార్ , విజయనగరం, శ్రీకాకుళం , మన్యం ) అధికారులతో ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ , విలేజ్ హెల్త్ క్లినిక్స్ , అర్బన్ హెల్త్ క్లినిక్స్, వెక్టర్ కంట్రోల్ హైజీన్ మెజర్స్, ఎపిడమిక్ డిసిజ్ సర్వేలన్స్, ఎన్సీడి సర్వే, ముఖ హాజరు విధానం, హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ ట్రాన్స్ పోర్టేషన్, డ్రగ్స్, సర్జికల్ బడ్జెట్ కేటాయింపు, ఎన్ యు హెచ్ ఎం, ఆర్ సి హెచ్ నమెదు, ప్రసవాలు , జేఎస్వై చెల్లింపులు, రక్త హీనత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష చేసారు . ఈ సమీక్ష లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో 'ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్' ఉద్దేశ్యమని చెప్పారు. రాష్ట్రంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా వైద్య ఆరోగ్య శాఖ లోఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమాలు అమలు లో సమస్యలు తెలుసుకునేందుకు ఈ ప్రాంతీయ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైద్య శాఖలో వంద శాతం వైద్య సిబ్బందిని నియామకాలు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో నలబై ఏడు వేల మంది సిబ్బందిని భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడా మందుల కొరత లేదని, పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ల ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు విస్తతంగా, సంతప్త స్థాయిలో అందుతున్నాయన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రక్రియను ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యాధికారులు, సంబంధిత సిబ్బంది ప్రణాళికాబద్ధంగా, భాధ్యతాయుతంగా చేపట్టి ప్రజారోగ్య ప్రతిష్టతకు పాటుపడాలన్నారు. పీహెచ్సీ స్థాయిలో మౌలిక సదుపాయాల పెంచినందున గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు అక్కడే జరిగేందుకు వైద్యుల కృషి చేయాలని కోరారు. కేజీహెచ్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను జిల్లా కలెక్టర్ కు మంత్రి అభినందనలు తెలిపారు.

వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య , ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఎస్డీజీ లక్ష్యాల సాధనకు ప్రతి వైద్యుడు కృషి చేయాలని కోరారు. విద్య, వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ ని మొదటి స్థానంలో నిలపడం ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ ఆధారిత హాజరు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఎం ఎల్ హెచ్ పి ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించే సామర్థ్యం పెంపుకు శిక్షణ చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ చేయాలని అన్నారు .డయాబెటిస్ , బీపి , థైరోయిడ్ వంటి రోగాలను గుర్తించి వారు మందులు విలేజ్ క్లినిక్ ద్వారా గాని లేదా ప్రైవేట్ గా గాని వాడేటట్లు చేసి ప్రతి నెల రికార్డు చేయాలన్నారు . క్యాన్సర్ వ్యాధులకు కారకాలైన పొగాకు , గుట్కా ,ఆల్కహాల్ వంటి వ్యసనాల పట్ల అవగాహన కల్పించాలన్నారు . విశాఖ కేజీహెచ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విశాఖ జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున ను అభినందించారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడుతూ కేజీహెచ్ మరియు ఇతర ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గాను పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు . 3.3 కోట్ల సిఎస్ఆర్ నిధులను వెచ్చించి వివిధ పనులను నిర్వహించామన్నారు. ఘోషా ఆసుపత్రిలో 1.16 కోట్ల రూపాయల ఖర్చుతో 20 బెడ్ల వార్డు ఏర్పాటు చేశామని , పేషంట్ల బంధువులకు కూడా రూములను ఏర్పాటు గావించామన్నారు. కేజీహెచ్ లో వివిధ విభాగాల హెచ్వోడీలకు వివిధ ఖర్చుల నిమిత్తము ఒక లక్ష రూపాయలను చొప్పున 26 లక్షలు కేటాయింపు చేయడం జరిగిందని , రెండవ రౌండ్ కేటాయింపు త్వరలో చేస్తామన్నారు . ఆయా విభాగాలలో వైద్య సేవలతో పాటు పలు ఇతర అంశాలైన అటెండెన్స్ , ఆహార నాణ్యత , శానిటేషన్ తదితర అంశాలకు హెచ్వోడీలను బాధ్యులను చేసామన్నారు . కే జి హెచ్ లో పలు అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు . హెచ్వోడీలు చేసిన పలు సూచనలు అమలు గావించామన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందిని భర్తీ చేయాలన్నారు . రూ. 40 లక్షల సిఎస్ఆర్ నిధులతో పాడేరు ఏరియా ఆసుపత్రిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు . తద్వారా ఏజెన్సీలో గతంలో ఎన్నడు లేని విధంగా 600 సర్జరీలు పూర్తి చేసినట్లు తెలిపారు.

కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ జె. నివాస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించే క్రమంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని అన్నారు. డి ఎం & హెచ్ ఒ , డి సి హెచ్ ఎస్ ఇద్దరు సంయుక్తంగా కలిసి పనిచేయాలని తెలిపారు . గర్భిణీ లను మొదటి త్రైమాసికంలో తప్పక ఆశా వర్కర్స్ రిజిస్టర్ చేయాలని , దానివలన హై రిస్క్ కేసులను సులభంగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు . పట్టణాలలో డ్రై డే ఫ్రైడే తప్పక అమలు చేయాలని కోరారు . మురళీధర్ రెడ్డి ఎండి, ఏపీఎంఐడిసి మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో మందులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. డి ఎం & హెచ్ ఒ లు ఇండెంట్ తో బాటు అదనంగా మందులు నిల్వ ఉంచాలని సూచించారు. గడువు ముగిసిన మందులను ఎప్పటకప్పుడు గమనించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిఎస్ నవీన్ కుమార్ , సెక్రటరీ వైద్య ఆరోగ్య శాఖ , ఆరోగ్య శ్రీ ముఖ్య నిర్వహణ అధికారి హరీంద్ర ప్రసాద్ , వినోద్ కుమార్ , ఏపీ వివిపి & డి ఎమ్ ఈ , ఆరు జిల్లాల నుండి వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు , డి సి హెచ్ ఎస్ లు , అర్ & బి , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులకు గ్రేడింగ్ ఇవ్వనున్న జాతీయ ఆరోగ్య సంస్థ

ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబి పీఎం-జె) పథకం కింద పనిచేస్తున్న ఆసుపత్రుల పనితీరు మదింపు చేసి గ్రేడింగ్ ఇవ్వడానికి జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్ హెచ్ ఏఊ నూతన విధానం ప్రవేశపెట్టింది. ఆసుపత్రులు అందిస్తున్న సేవలను పరిమాణం ప్రాతిపదికన కాకుండా విలువ ఆధారంగా మదింపు వేసి గ్రేడింగ్ ఇచ్చే విధంగా నూతన విధానాన్ని జాతీయ ఆరోగ్య సంస్థ సిద్ధం చేసింది.

అందించిన సేవలకు చెల్లింపు చేసే విధానం సంప్రదాయంగా వస్తోంది. సాంప్రదాయ చెల్లింపుల విధానంలో సేవలు పొందిన వ్యక్తి తాను పొందిన సేవల పరిమాణం ఆధారంగా చెల్లింపులు చేయడం జరుగుతుంది. అయితే, కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో విలువ ఆధారిత చెల్లింపులు చేయడం జరుగుతుంది. నూతన చెల్లింపుల విధానం కింద నాణ్యత ఆధారంగా ఆరోగ్య సంరక్షణ సేవలకు విలువ చెల్లిస్తారు. నాణ్యమైన సేవలు అందించిన ఆరోగ్య సంస్థలకు ప్రోత్సాహం అందుతుంది. ప్రోత్సాహకాలు లభిస్తాయి. రోగుల ఆరోగ్యం మెరుగు పడేలా సేవలు అందించిన సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తారు. దీనివల్ల, దీర్ఘకాలంలో ప్రజలపై వ్యాధి ప్రభావం గణనీయంగా తగ్గుతుంది.

నూతన చెల్లింపుల విధానం వల్ల ప్రజల ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడతాయి. దీనివల్ల ఆరోగ్య రంగంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ( ప్రజలు, ఆరోగ్య సేవలు అందిస్తున్న సంస్థలు, సరఫరాదారులు) ప్రయోజనం పొందుతారు. ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి. నాణ్యమైన సేవలు ఆరోగ్యాన్ని మెరుగుపర చడమే కాకుండా సంతృప్తి కలిగిస్తాయి. ఆరోగ్య సేవలు అందిస్తున్న వారు అందించిన సేవలకు తగిన ప్రతిఫలం పొందుతారు. ప్రజలకు సంబంధించి నూతన విధానం వల్ల వైద్య ఖర్చులు తగ్గడంతో పాటు చెల్లించిన మొత్తానికి తగిన ప్రయోజనాలు అందుతాయి.

నూతన విధానం వివరాలను జాతీయ ఆరోగ్య సంస్థ సీఈవో డాక్టర్ ఆర్.ఎస్.శర్మ వివరించారు.

నమోదు అయిన ప్రతి ఆస్పత్రిలో నగదు రహిత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు పీఎం-జె లబ్ధిదారులకు అందేలా చూసేందుకు జాతీయ ఆరోగ్య సంస్థ చర్యలు అమలు చేస్తోంది. పథకం కింద చికిత్స ఖర్చును ప్రామాణీకరించండం, అధునాతన చికిత్స విధానాలు అందుబాటులోకి తేవడం లక్ష్యంగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. దీనితో పాటు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించి, ప్రోత్సాహకాలు అందించడానికి నూతన విధానాన్ని రూపొందించడం జరిగింది' అని డాక్టర్ శర్మ తెలిపారు.

విలువ-ఆధారిత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో, చెల్లింపుదారులు బలమైన వ్యయ నియంత్రణ ను కూడా ఉపయోగించవచ్చు. ఆరోగ్యం తో ఉండే ప్రజల నుంచి తక్కువ క్లెయిమ్‌లు అందుతాయి. దీనివల్ల చెల్లింపులు తగ్గి ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ఆదాయం ఆదా అవుతుంది. రోగులకు అవసరమైన ఉత్పత్తులను ఉత్పత్తి చేసి సరఫరా చేసే అవకాశం అందుబాటులోకి రావడంతో సరఫరాదారులు అవసరమైన వాటిని మాత్రమే ఉత్పత్తి చేయడం ద్వారా ఖర్చు తగ్గించుకుని తగిన రాబడి పొంది ప్రయోజనం పొందుతారు. మొత్తంగా, రోగి కేంద్రీకృత సేవలను అందించడం పై మరింత దృష్టి కేంద్రీకరించి ఆరోగ్య సంరక్షణ సేవలు అందిస్తున్న వారిని ప్రోత్సహించడం మరియు ప్రోత్సాహకాలు ద్వారా భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో సమూల మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

విలువ-ఆధారిత సంరక్షణ కింద ఎబి పీఎం-జె కింద నమోదైన ఆసుపత్రుల పనితీరు ఐదు పనితీరు సూచికల ఆధారంగా కొలవబడుతుంది : 1. లబ్ధిదారుల సంతృప్తి, 2. ఆసుపత్రిలో తిరిగి చేరుతున్న వారి సంఖ్య 3. రోగి శాంతంగా చేస్తున్న ఖర్చు4. ధృవీకరించబడిన ఫిర్యాదులు మరియు 5. ఇన్-పేషెంట్ ఆరోగ్య-సంబంధిత జీవన నాణ్యత మెరుగుపరచడం.

పైన పేర్కొన్న సూచికల ఆధారంగా ఆసుపత్రుల పనితీరును పబ్లిక్ డ్యాష్‌బోర్డ్‌లో కూడా అందుబాటులో ఉంచాలి. దీనివల్ల లబ్ధిదారులకు తగిన సమాచారం అందుతుంది. ఆస్పత్రి పనితీరు ఆసుపత్రి ఆర్థిక ప్రోత్సాహాన్ని నిర్ణయించడమే కాకుండా పీఎం-జె లబ్ధిదారులకు నాణ్యమైన చికిత్స కోసం డిమాండ్‌ను కూడా సృష్టిస్తుంది.

సమిష్టిగా పనితీరు అంచనా మరియు విలువ-ఆధారిత ప్రోత్సాహకాలు, ఆరోగ్య సాంకేతికత అంచనా వినియోగం మరియు సంరక్షణ నాణ్యతను పర్యవేక్షించడానికి డిజిటల్ సాధనాల ఉపయోగం ఎబి పీఎం-జె మరియు భారతీయ ఆరోగ్య వ్యవస్థను పరిమాణం ఆధారిత ఆరోగ్య వ్యవస్థ నుంచి విలువ-ఆధారిత . ఆరోగ్య సంరక్షణ పంపిణీ వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి సహకరిస్తాయి.

# రామకృష్ణ మిషన్‌లో స్వాతంత్ర్య అమృతోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశం ప్రస్తుతం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటోంది. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మిషన్‌కు కూడా ఇది 125వ సంవత్సరము. వివేకానందులు ప్రజలలో భారతీయత అనే స్ఫూర్తిని నింపిన వాళ్లలో ప్రథములు. స్వాతంత్రోద్యమంలో సామాన్య ప్రజలు మొదలుకొని, నాయకులు, మేధావులు, కవులు, దాదాపు ప్రతిఒక్కరు, ప్రత్యేకంగా యువత, వివేకానందుల ద్వారా ఉత్తేజితులయ్యారు. 1985 నుండి భారత ప్రభుత్వం స్వామి వివేకానందుల జన్మదినమయిన జనవరి 12వ తేదీని జాతీయ యువదినోత్సవం గా పాటిస్తోంది. రామకృష్ణ మిషన్ కూడా అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భంగా యువతకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామకృష్ణ మిషన్ విశాఖపట్నం 12 జనవరి 2023 న స్వామి వివేకానందుల స్మృత్యర్థం నిర్వహించే కార్యక్రమాలను ఆ సంస్థ కార్యదర్శి స్వామి స్వసంవేద్యానంద మరియు సంస్థ కమిటీ మెంబరు శ్రీ ఎం.ఎస్.ఎన్ రాజు గారు వివరించారు.

ఈ సందర్భంగా 3,000 మంది విద్యార్థులు మరియు ఇతర యువజనులతో డాబాగార్డెన్స్ లోని పాత జైలు రోడ్ నుండి రామకృష్ణ బీచ్ ఎదురుగా గల రామకృష్ణ మిషన్ ఆశ్రమం వరకు శోభాయాత్ర ర్యాలీని వైస్ అడ్మిరల్ విశ్వజిత్ దాస్ గుప్త, ఫ్లాగ్-ఆఫీసర్-కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ నావెల్ కమాండ్, 12.1.2023న ఉదయం 8:30కు జెండా ఊపి ప్రారంభిస్తారు. తదుపరి, ఆర్.కే.బీచ్ లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల పార్కింగ్ ఏరియా లో జరిగే పబ్లిక్ మీటింగ్ లో ఉదయం 10 గంటలకు సిబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ గారు యువతను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

నగరంలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆయా విద్యాసంస్థల యాజమాన్యం తమ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వివేకానందుల స్ఫూర్తితో తమ వ్యక్తిత్వాలను మరింతగా మెరుగుపరచుకొనేలా ఉత్సాహపరచాలని కోరుకుంటున్నాము.

# చింతపల్లిలో తెదేపా నేతల పర్యటన



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** జనాన్ని వంచించిన జగన్మోహన్ రెడ్డికి 2024 లో జరగబోవు ఎన్నికలే చివరి ఎన్నికలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ అన్నారు. ఆ పార్టీ చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి లోతా భీమరాజు లతో చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక నాయకులతో కలిసి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు పాదయాత్ర పేరిట అమలు సాధ్యం కాని హామీలు గుప్పించిన వై యస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ఆ హామీలను విస్మరించారన్నారు. నవరత్నాలు అంటూ ప్రజలను నయవంచన చేశారని, సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. బాక్సైట్ జీ ఓ 97 ను రద్దు చేసిన వైకాపా సర్కారు ఆ అనుమతులను రద్దు చేయకుండా గిరిజన ప్రజా ప్రతినిధులను మభ్య పెట్టడమే గాక హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు కు అనుమతులు మంజూరు చేసి గిరిజనుల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్, చమురు ధరలు మొదలు అన్ని ధరలను పెంచి ఈ ప్రభుత్వం నిరుపేద, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపిందని ఆయన దుయ్యబట్టారు. ఇటువంటి నియంతృత్వ విధానాలు అవలంబిస్తున్న వైకాపా ప్రభుత్వంలో ప్రజలంతా విసుగెత్తి ఉన్నారని రాబోయే ఎన్నికలు ఈ వైకాపా ప్రభుత్వానికి చివరి ఎన్నికలు అని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆ పార్టీ చింతపల్లి మండలం మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, చంద్రరావు, ఏనుగుల సత్యనారాయణ, పాంగిరాజు బాబు, ఎం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్టైలెక్స్ ఫార్మా ప్రమాదంపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ స్మైల్ క్స్ ఫార్మాలో ఈనెల5 న జరిగిన ప్రమాదంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కి సిఐటియు జిల్లా అధ్యక్షులు రత్తల శంకర్ రావు, ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ సోమవారం ఫిర్యాదు చేశారు. యాజమాన్యం యొక్క భద్రతా వైఫల్యం వలన తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, భద్రతా పరికరాలు , భద్రతకి అధిక ప్రాధాన్యత ఇవ్వకపోవడం లాభాలకే యాజమాన్యం ఆలోచనలో ఉండడం వంటి చర్యలు వలన కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ప్రభుత్వ అధికారులు ఈ పరిశ్రమపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని కోరారు ఈ పరిశ్రమలో 2019 లో ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు మృతి చెందారని ఒక్క కార్మికుడి తీవ్ర గాయాలు గురయ్యారని ఇప్పుడు ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెంది మరో కార్మికుడు గాయాలకు గురయ్యారని తెలిపారు ఈ పరిశ్రమపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడుగా రాజుల నాయుడు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉప అధ్యక్షుడిగా పరవాడ గ్రామానికి చెందిన ఆర్ రాజునాయుడు ని నియమించారు. ఈ సందర్భంగా రాజుల నాయుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఓబీసీ సెల్ అధ్యక్షులు మూల వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# చిన్నారుల సంక్రాంతి సంబరాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):**పదో వార్డు పరిధి ఆదర్శ నగర్ లిటిల్ కిడ్డీస్ ప్లే స్కూల్ లో సోమవారం చిన్నారులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగలో కనిపించే సాంప్రదాయ పద్ధతిలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. చిన్నారులు కూడా సాంప్రదాయ వస్త్రాలు ధరించి చూపరులను అమితంగా ఆకట్టుకున్నారు.

# క్రికెట్ ఆడి అభిమానులను అలరించిన అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజకీయ వ్యూహాలు, విమర్శలు ప్రతి విమర్శలతో నిత్యం ఒత్తిడితో గడిపే రాజకీయ నాయకులు కాస్త సమయం దొరికితే తమ వ్యక్తిగత జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటుంటారు. అదేవిధంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ కే.కే.రాజు క్రికెట్ ఆటపట్ల ఆసక్తితో క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నారు. పీఎం పాలెం లోని క్రికెట్ స్టేడియం బి గ్రౌండ్ లో అమర్నాథ్ ఎలెవన్ వర్సెస్, కే.కే. రాజు ఎలెవెన్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ ఆదివారం జరిగింది. బౌలింగ్ లోను, బ్యాటింగ్ లోను అమర్నాథ్, కే.కే రాజు తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీలు ప్రేక్షకులను అలరించాయి

# అమర్నాథ్‌పై విరుచుకుపడ్డ బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంక్రాంతి ముందు బుడబుక్కలవాడు ఇంటింటికి వచ్చి ప్రజలనుపొగడదత్తలతో మన్ననలు పొందినట్టు అనకాపల్లి మంత్రి అమర్నాథ్ జగన్మోహన్ రెడ్డి ప్రాపకం అవ్వాకలు చెవ్వాకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయిక మీద మాట్లాడటం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్ పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రిపై విరుచుకుపడ్డారు. అనకాపల్లి జిల్లాలో ఈ నాలుగు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేని చేతకాని అసమర్ధ మంత్రిగా అమర్నాథ్ నిలుస్తాడని, ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రానికి తరలిపోతున్న నివారించలేని అసమర్ధుడు అమర్నాథ్ అని జగదీష్ అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుని కలిస్తే రాష్ట్ర మంత్రి అమర్నాథ్ తో పాటు ఇతర మంత్రులు కూడా ఫాంట్లు తడుస్తుందని, కలిస్తేనే ఇంత భయభ్రాంతులను చెందుతున్నారు. కలిసి పోటీ చేస్తే వీరు వెన్నులో వణుకు పుట్టి కోమాలోకి వెళ్లే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. జగన్ రెడ్డి గ్యాంగ్ భయంతో మూడు చెరువుల నీళు తాగారన్నారు. ఏడుగురు మంత్రుల చేత జగన్ రెడ్డి అబద్ధాల దాడి చేస్తున్నారంటూ జగన్ రెడ్డి ఎంతగా వణికిపోతున్నారు. అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని సంయుక్తంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ పిలుపు నివ్వటం వైసీపీకి ఇబ్బందిగా ఉందని, వీరికి మింగుడు పడటం లేదని వీరిద్దరి కలయిక వల్ల జగన్ రెడ్డి ముఠా దోపిడీలు, నేరాలు, ఘోరాలు, ప్రజా వ్యతిరేకత విధానాలు భవిష్యత్తులో చరమ గీతం పాడుతారని దాన్ని చూసి వీరికి వణుకు పుడుతుందన్నారు. అభివృద్ధికి తూట్లు పొడుస్తున్న అమరనాథ్ ఉత్తరాంధ్రాకి చేసిన అభివృద్ధి ఏమిటో దమ్ముంటే తేటతేల్లం చేయాలని జగదీష్ సవాల్ విసిరారు.అనకాపల్లి అభివృద్ధిని గాలికి వదిలేసి మైన్స్, ప్రభుత్వ భూములు, ఇసుక, టిడ్కో ఇల్లులను తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ఇల్లులను మంత్రి అమర్నాథ్ అమ్ముకోవడం ఇతని నీచ రాజకీయాలకు నిదర్శనమని,తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ దివాలా తీసిందనే నెపంతో బడా పారిశ్రామిక వేత్తలుకు అమ్మి కోట్లు కాజేయలని చూస్తున్నారు. దండుకోవడం ,పంచుకోవడం, అమ్ముకోవడం ,దగా చేయడం కబ్జాలు చేయడం ఈ నాలుగు సంవత్సరాలలో దీని మీదే దృష్టి పెట్టి అమర్నాథ్ కోట్లకు పడగెత్తా రని ఎవర్ని చూసిన ఆయనకి పచ్చకామేర్ల వాడిలాగా కనబడతారని జగదీష్ అన్నారు. ఇప్పటికైనా దమ్ముంటే ఐటీ మంత్రిగా అనకాపల్లిని అభివృద్ధి చేసి చూపించాలని అవ్వాకలకు చెవ్వాకులకు స్వస్తి పలకాలని లేని ఎడల భవిష్యత్తులో ప్రజా తీర్పు భిన్నంగా వస్తుందని జగదీష్ అన్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికే కోట్లకు పడగెత్తాడని ఏనాడు అవినీతికి అక్రమాలకు పాల్పడలేదని నీతిమంతుడు మీద జగన్ రెడ్డి ప్రాపకం కోసం దుర్భాషలాడితే చూస్తూ ఊరుకోమని జగదీష్ హితవు పలికారు.

# పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వాసవి స్వయం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలు పేరిట ఈ సంవత్సరము 50 మంది నిరుపేద కుటుంబాలకు సుమారుగా బియ్యము కిరాణా సరుకులు వంటి నిత్యావసర వస్తువుల అంద చేశారుఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డాక్టర్. శేషు కుమార్ పాల్గొన్నారు.

ఈ సంక్రాంతి కానుకలు సేవా కార్యక్రమమును గత 6 సంవత్సరములుగా నిర్వాహిస్తున్నట్లు వాసవి స్వయం సేవా ట్రస్ట్ చైర్మన్ బత్తుల శేష గణపతి రావు ప్రెసిడెంట్ బత్తుల నాగమణి తెలియ చేసారు.ఈ సేవా కార్యక్రమమునకు కడిమిశెట్టి సతీష్ సహాయ సహకారములు అందచేసారని ఛైర్మన్ గణపతి తెలిపారు.ఈ సేవా కార్య క్రమంలో సభ్యులు బిళ్ళపాటి కృష్ణ కుమార్ నుదురుపాటి తాతాజీ గారు బత్తుల వేణు మాధవ్ పాల్గొన్నారు.

# ఘనంగా విజ్ఞాన విహార స్కూల్ వార్షికోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆనంద పురం మండలం గుడిలోవలో గల విజ్ఞాన్ విహార పాటశాల 43 వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు పలు కీడాంశాలల్లో విన్యాసాలతో అకట్టుకున్నారు. అలాగే మోటార్ సైకిల్ విన్యాసాలు అబ్బుర పరిచే యి. అనంతరం జరిగిన సభలో విశిష్ట అతిథి గా నోవస్ కన్స్ట్రక్షన్ మేనేజఇంగ్ పార్టనర్ శ్రీ ధర్మేంద్ర వరదా పాల్గొని పతాకం ఎగుర వేసి క్రీడా విన్యాసాలను ప్రారంభించారు. విజయ నగరం డీ ఆర్ వో శ్రీ ఎం. గణపతిరావు శారీరక ప్రదర్శనలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వ్యాపార వేత్త జి. సుభాష్ చంద్రబోస్, ప్రధాన వక్తగా విద్యావేత్త ఏ.వేణుగోపాల నాయుడు వ్యవహరించారు. ఆర్ ఎస్ ఎస్ విశాఖ మహా నగర సంఘ్ చాలక్ శ్రీ పీ వీ నారాయణ రావు, సహా ప్రాంత ప్రచారక్ శ్రీ జనార్ధన్ జీ, మహా నగర కార్యవాహ క్ శ్రీరామ్ జీ, విజ్ఞాన్ విహార పాటశాల డైరెక్టర్ శ్రీ దూ సి రామ కృష్ణ జీ, శ్రీ ప్రుద్విరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పట్ల ప్రభుత్వం నిరక్ష్యం తగదు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన, యితరనిర్మాణ కార్మికులు సంక్షేమబోర్డు పట్ల ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తే జగన్ ప్రభత్వానికి పతనం తప్పదని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ హెచ్చరించారు.

ఆదివారం మండలం లోని మామిడి పాలెం గ్రామం మోదమాంబ ఆలయం లో సంఘం నూతన కమిటీ సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులు పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు ను పటిష్టంగా అములు చేసి,ప్రభుత్వం అవసరాలు కోసం వాడుకున్నసంక్షేమ నిధులు ను తిరిగి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం నూతన కమిటీ ఎన్నికలి జరిగింది గౌరవ అధ్యక్షులు గా పీలా. వెంకట రావు, అధ్యక్షులు గా భూపాలం మహా లక్ష్మి నాయుడు, కార్యదర్శి గా దిమిలి. శ్రీను,

కోశాధికారి అళ్ల. అప్పారావు, ఉపాధ్యక్షులు కరణం. సత్తిబాబు, సహాయ కార్యదర్శి ఈగల. రమణ, సభ్యులు గా పీలా. సూరిబాబు, బీ శెట్టి. లక్ష్మణ రావు, పీలా. ఈశ్వారరావు, కర్రి. అదిబాబు, గెంజి. కృష్ణ ఎన్నికయ్యారు. వీరిని కోన. లక్ష్మణ,పీలా. రాము,మిర్తి పాటి.కాశి అప్పారావు, అభినందనలు తెలిపారు.

# టీడీపి అధికారంలోకి రాగానే పేదలకు చంద్రన్న కానుకలు పునరుద్ధరిస్తాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రన్న సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలను తిరిగి పేదలకు అందిస్తామని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక ప్యాకేజీ స్టార్ గా మారడని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు ప్యాకేజీ సెట్ అవ్వకే మెడికల్ కాలేజీని అనకాపల్లి నుండీ నర్సీపట్నం తరలించారని అన్నారు. ఆదివారంఅనకాపల్లి మండలం భట్లపూడి ,రాయుడు పేట గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 129సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరిగి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యంత్రి అవ్వడమే ఈ రాష్ట్రానికీ పట్టిన ఖర్మ అని అన్నారు. జగన్ రెడ్డి పాలన వలన రాష్ట్రం అభివృద్ధి విషయంలో 40సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు. అవ్వా తాతలు పై కక్షతోనే పింఛన్లనూ తొలగించారని అన్నారు. టీడీపి అధికారంలోకి రాగానే తొలగించిన పింఛన్లను తిరిగీ ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల రత్న కుమారి, జేర్రిపోతుల ఉమామహేశ్వరి - శ్రీను, పండురి రఘు,గండిబోయిన సత్తిబాబు,అనసురి అప్పారావు, తలారి కాశీ నాయుడు, కరణం రమణ, కరణం కోటి, భట్లపూ భట్లపూడి, రాయుడు పేట గ్రామల టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గోన్నారు.

## ఈనెల 17 18 తేదీలలో శ్రీ పెదరామ ఆలయం సంక్రాంతి పండుగలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శ్రీ పెదరామ దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 17,18 తేదీలలో జరిగే పెదరామ తీర్థ మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ గారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దాడి రత్నాకర్ గమ తీర్థ మహోత్సవం కరపత్రమును ఆవిష్కరించారు. తదుపరి రెండు రోజులు జరిగే తీర్థ మహోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. దేవాలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలపై కూడా సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొణతల సత్యనారాయణ, మళ్ళ రాజా, బొడ్డెర శంకరరావు కర్రీ శ్రీమన్నారాయణ, కర్రీ శివుడు కర్రీ అప్పాజీ, కోరిబిల్లి పత్రి, కోరుభిల్లి ఆరుద్ర, మల్ల శ్రీను, పెంటకోట చిన్న, సూరిశెట్టి బంగారి నాయుడు, మొల్లేటి నాగేశ్వరరావు, కర్రీ లక్ష్మీనారాయణ పెదకుశెట్టి పప్పు, సూరిశెట్టి వినయ్, కొణతాల చిన్ని, కొణతల బాలు, కాండ్రేగుల కుమార్, కోరుబిల్లి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బందిని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా గుర్తించాలి




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 108 అంబులెన్స్ సిబ్బందికి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా తొలగించిన 72 మందిని బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా 108 సిబ్బందికి సమాన పనికి సమానమేతనం అమలుచేయాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు 108 లో ఉద్యోగులుగా పనిచేస్తున్న EMT, PILOT లను వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, కాలం చెల్లిన వాహనాల స్థానంలో నూతన 108 వాహనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో 108 కాకినాడ జిల్లా సిబ్బంది నిరసన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి బేబీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన 108 సిబ్బంది పట్ల అరబిందో యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతి చిన్న విషయానికి ఇతర జిల్లాలకు బలవంతంగా ట్రాన్స్ ఫర్లు చేస్తూ, ప్రశ్నించిన వారిని 72 మందిని చట్ట వ్యతిరేకంగా తొలగించి వారి పోస్టులను లక్షలకు అమ్ముకుటుందని, వారిని అరవిందో యాజమాన్యం బేషరతుగా వీధులలోకి తీసుకోకపోతే సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. రోజుకి 12 గంటలు డ్యూటీ చేయిస్తూ కార్మిక చట్టాలకు విరుద్ధంగా 108 సిబ్బంది శ్రమను యాజమాన్యం లాభాలుగా మార్చుకుంటుందని తక్షణమే 108 సిబ్బందికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి 108 లోకేషన్ లో సిబ్బంది కోసం శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి కలుగజేసుకొని 108 ఉద్యోగుల వ్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన శిబిరంలో 108 ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి జయరాం, కోశాధికారి చిట్టిబాబు, మాజీ అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు pvv సత్యన్నారాయణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రవతి, ఆశా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. రాజా తదితరులు శిబిరానికి విచ్చేసి మద్దతు తెలియజేసారు.

## కెఎఫ్‌సి క్రంచీయెస్ట్ బ్లాక్‌బస్టర్ 'చిజ్జా' తిరిగి వచ్చింది!

### జనవరి 10 నుండి రెస్టారెంట్లలో లభ్యం

**జాతీయం, (విశాఖ సమాచారమ్):** KFC చిజ్జా తిరిగి వస్తున్నట్లు ప్రకటించినందున ఈ కొత్త సంవత్సరం మరింత సంతోషంగా మారింది. అవును, మీరు విన్నది నిజమే! కల్ట్ ఫేవ్ KFC చిజ్జా 2023లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందని వాగ్దానం చేస్తూ బ్యాంగ్‌తో తిరిగి వచ్చింది. ఆహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే 2 విషయాలు - చికెన్ మరియు చీజ్ - KFC చిజ్జా మిమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయం! అనేక సంవత్సరాలుగా KFC అభిమానులచే అపారమైన ప్రేమను పొందిన తర్వాత, దాని సువాసనగల రుచి మరియు ఆశ్చర్యపరిచే రుచికరమైన క్రస్ట్‌కు ధన్యవాదాలు. ఆల్-చికెన్, నో క్రస్ట్ చిజ్జా క్రిస్పీ చికెన్ యొక్క రెండు జింగర్ ఫిల్లెట్‌లను కలిగి ఉంటుంది, అందులో రుచికరమైన పిజ్జా సాస్, కరిగిన చీజ్, ఉల్లిపాయలు మరియు మిక్స్ పెప్పర్స్‌తో కలిపి, హెర్బ్ స్ప్రింక్‌తో పూర్తి చేయబడుతుంది. మమ్మల్ని నమ్మండి, ఈ ఇర్రెసిస్టిబుల్ స్ఫుటమైన మరియు చీజీ ఫుల్, మీరు మరింత కోరుకునేలా చేస్తుంది! INR 299/- చిజ్జా జనవరి 10 నుండి అన్ని 600ం KFC రెస్టారెంట్‌లలో అందుబాటులో ఉంటుంది.




# ఎంతమంది ఎదురొచ్చినా విజయం జగనన్నదే



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ముసుగులతోనైనా ముసుగులు తీసి వచ్చినా ప్రజలు వైసిపి పార్టీ, జగనన్నకు విజయం చేకూర్చటం పక్కా అని రాష్ట్ర వైసిపి మహిళా నాయకురాలు జమ్మలమడక నాగమణి జోస్యం చెప్పారు. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ రాజకీయ పార్టీల సమీకరణల నేపథ్యంలో జమ్మలమడక మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె పవన్ కళ్యాణ్, చంద్రబాబు సమావేశం గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కుట్ర జరుగుతోందని చాలా రోజులుగా తాము చెబుతున్నామనీ, చంద్రబాబు, పవన్ బేటి ఈ కుట్ర రూపం బయటకు వచ్చించదనీ అన్నారు. ప్రజల దీవెనలు ఉన్న జగనపై ఎలాంటి కుట్రలు చేసినా ప్రయోజనం లేదన్నారు. చంద్రబాబు హైదరాబాద్ నుంచి తన నోటుకు కేసుకు భయపడి అక్కడ తన్నితే ఇక్కడకు వచ్చాడనీ,నేడు బిఆర్ఎస్ పార్టీకు అనుకూలంగా మాట్లాడటం చూస్తుంటే చంద్రబాబు ద్వంద వైఖరి స్పష్టం అవుతుందన్నారు. పవన్ కళ్యాణ్ బిఆర్ఎస్ గురించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోకి స్వాగతిస్తున్నామని చెప్పటం చూస్తుంటే అన్ని పార్టీలు ఏకమై ప్రజా బలమున్న వైసిపిను ఓడించాలన్నా కుట్రకోణం ఉందన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రజల తరలింపు కార్యక్రమాలు చేస్తూ ప్రజలు చనిపోతున్నా పట్టించుకోని పవన్ కళ్యాణ్ జిఓ నెంబర్ 1 గురించి మాట్లడటం విడ్డూరంగా ఉందన్నారు. అసలు జిఓ నెంబర్ 1 ఒక సారి చదవాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా జారీ చేసిన జీవోలపై కూడా రాజకీయ కోణం చూడటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో 2021 నాటికి నాలుగు కోట్ల నాలుగు లక్షలు ఓట్లు ఉంటే అందులో ఒక కోటి నలభై ఆరు లక్షల తెల్ల రేషన్ కార్డుదారులున్నారనీ, 13 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు లబ్దిదారులు సంఖ్యల వివరాలు తెలుపుతూ కేవలం పెన్షన్ కానుక లబ్ధిదారులు 65 లక్షల మంది ఉన్నారనీ, విద్య దీవెన (ఫీజు రేయింబర్సుమెంట్ ) 14 లక్షలు మందికి లబ్ధి చేకూరుతుందని, రైతు భరోసా ద్వారా

51 లక్షలమంది రైతులు ఈ రాష్ట్రంలో లబ్ధి పొందుతున్నారనీ, అమ్మ ఒడి 42 లక్షల పేద మహిళలకు నేరుగా వారి ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందని, అదే విధంగా మహిళా స్వయం ఉపాధికు ఆసరా (డ్వాక్రా) పథకం ద్వారా 78 లక్షల మంది లబ్ధి చేకూరుతుందని, భారతదేశంలో ఎ రాష్ట్రంలో కూడా చేయలేని విధంగా

14 లక్షల ఇళ్లు కట్టించిన ఘనత కేవలం జగన్ కు మాత్రమే దక్కుతుందని, చేయూత పథకం ద్వారా 26 లక్షల

బీద ఎస్, సి, ఎస్టీ, బిసి,మైనారిటీ మహిళకు స్వయం ఉపాధి ,మహిళా గౌరవం నిలబెట్టెలా ప్రతీ ఏటా వారి ఖాతాల్లో 18 వేల రూపాయలు జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అనీ, కేవలం కాపు నేస్తం పథకం ద్వారా

2.35 లక్షల కాపు సోదరిలకు వారి ఖాతాల్లో జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్త ఓటర్లలో దాదాపు 75 శాతం పైబడి జగనన్న లబ్ధి చేకూర్చుతున్న సంగతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసనీ, ఇంత ప్రజా బలం ఉన్న నాయకుడు దాదాపు దేశంలో కేవలం ఆంధ్రప్రదేశ్ లో జగన్ మాత్రమే నని, జగనన్న ముందు ఎవరూ నిలబడలేరనీ అందుకే వారంతా కలుస్తున్నారనీ, ఎంతమంది కలిసి ఎన్నీ యాగాలు చేసినా ప్రయోజనం లేదనీ ప్రస్తుతం కేవలం జగన్ మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందిన వ్యక్తి అని అన్నారు.






# అనకాపల్లి జిల్లా పోలీసు స్పందనకు 25 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో జనవరి 9 న జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారు లను ఆదేశించారు.

వీటిలో ముఖ్యంగా ఆస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

# పార్వతీపురం ఆర్‌టిసి స్థలంలో మెగా షాపింగ్ మాల్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏ.పి.టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా పార్వతీపురం నియోజకవర్గ ప్రజల చిరకాల కల అయినటువంటి ఆర్.టి.సి. బస్ స్టాండ్ ప్రాంగణములో నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలం తమ కుటుంబం ఆర్ టి సి అభివృద్ధి కి అందజేసిన స్థలం కొంత నిరుపయోగంగా ఉందని తెలుపుతూ ఆ స్థలం వినియోగంపై చైర్మెన్ గారు 19/08/2022 ఇచ్చినటు వినతినీ స్వీకరించి నేడు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు (ఐ.పి.ఎస్.) ని మర్యాద పూర్వకముగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.పార్వతీపురం ఆర్.టి.సి కాంప్లెక్స్ అవరణలో ఔట్ గేట్ నుండి వైభవ్ జ్యువలరి ప్రక్కన ఉన్నటువంటి సుమారుగా ఒక ఏకరా పైగా నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలంను వాణిజ్య పరముగా వినియోగించుకొనే అవకాశం కల్పించడం ఇచ్చిన వినతిని వారు ఈ నవంబర్ నెలలో పార్వతీపురం విచ్చేసి స్వయముగా పరిశీలించి నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలములో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో వాణిజ్య సముదాయాలు నిర్మించుకునే విధముగా పరిపాలన పరమైన అనుమతలు ఇవ్వడం జరిగింది.ఈ అవకాశం కల్పించడం వలన పార్వతీపురం పరిసర ప్రాంతాల మధ్యతరగతి వ్యాపారస్తులకు ఇది చాలా ఆనందించదగ్గ విషయం ఎందుచేత నంటే నూతనముగా వ్యాపారం చేసుకోవాలనుకునే ఉత్సాహవంతులైన వారికి ఇది ఒక సువర్ణ అవకాశంగా భావించవచ్చు.దీనివలన పార్వతీపురం నియోజక వర్గం నలుమూలల నుండి జిల్లా కేంద్రంనకు విచ్చేసినవారందరికీ అవసరమైన వ్యాపార పరమైన అవసరాలు మెరుగుపడి ఆర్థికంగా అభివృద్ధి చేదెందుకు అవకాశం ఉండటం ఎంతో గొప్ప అవకాశం.పై ఈ కార్యక్రమములో పార్వతీపురం నియోజకవర్గ పలు వ్యాపారస్తులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత వర్గాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది



**విజయనగరం:** బాధిత వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తించేలా, ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. సోమవారం తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నగరానికి చెందిన ముగ్గురికి రూ.6.45 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ చెక్కులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన రూ.2.76 లక్షల విలువ గల మూడు త్రిచక్ర స్కూటీలను విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లలో పేదల సంక్షేమం కోసం చేపట్టిన పథకాల గురించి వివరించారు. జిల్లాలో సుమారు 70 స్కూటీలను ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో విజయనగరం నియోజవర్గానికి చెందిన ముగ్గురికి స్కూటీలను కేటాయించటం హర్షణీయమని పేర్కొన్నారు. అలాగే అనారోగ్యాల కారణంగా ఇబ్బంది పడిన స్థానికులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేసి మెరుగైన చికిత్స అందజేశామని ఆయన గుర్తు చేశారు.

**ఆరుగురికి రూ.9.21 లక్షల ఆర్థిక చేయూత**

ఒక్కొక్క స్కూటీ విలువ రూ.92 వేలు కాగా రూ.2.76 లక్షలు వెచ్చించి నగరానికి చెందిన ముచ్చ లక్ష్మీ, దాసిరెడ్డి ఉమామహేశ్వరి, రౌతు ధనలక్ష్మిలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా సంబంధిత తాళాలు అందజేశారు. అలాగే అశోక్ నగర్ కు చెందిన సారిక అఖిలకు రూ.2 లక్షలు, చిక్కాల వీధికి చెందిన కిల్లంపూడి సాయి ఈశ్వర్ మోహణ్ కుషాల్‌కు రూ.45 వేలు, కె.ఎల్. పురానికి చెందిన నడింపల్లి వెంకట రామకృష్ణ రాజుకు రూ.4లక్షల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, విభిన్న ప్రతిభావంతుల విభాగం సహాయ సంచాలకులు జగదీష్, స్థానిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు పీఆర్‌ఎస్‌ఐ స్టడీ మెటీరియల్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పెందుర్తిలో గల శ్రీ బాలాజీ విద్యాసంస్థ ప్రాంగణంలో కానిస్టేబుల్ పోస్టులకు వెళుతున్న విద్యార్థులకు సంబంధిత స్టడీ మెటీరియల్ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ తరపున అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్ఎస్ఐ కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి ఏకాగ్రత పట్టుదల క్రమశిక్షణతో కూడిన శ్రద్ధతో బాగా చదువుకొని పోటీ పరీక్షలలో విజేతలుగా నిలవాలని అన్నారు కన్న తల్లిదండ్రుల విద్య నేర్పిన గురువుల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందడుగు వేయాలని సూచించారు. పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ కార్యదర్శి ఆదపురెడ్డి గోవిందరావు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో పిఆర్ఎస్ ఐ తరపున ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థ అధినేత కే నాగేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్ కే గణేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వంకు విశేష స్పందన





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం కశింకోటలో పర్యటించారు..స్థానిక పూసర్లవీధి, పందిరి వీధి, కస్పా వీధి ప్రాంతాలలో ఆయన గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను ఆయన అందజేశారు.. ఈ ప్రాంతంలో కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రి అమర్నాథ్‌ను కోరారు.. ప్రజా రంజకంగా పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ఇందులో చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని చెప్పారు..స్థానిక సమస్యలను గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు చాలా వరకు పరిష్కారం అన్నారు.. గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారులకు నేరుగా చేరాలన్న లక్ష్యంతోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, మలసాల కిషోర్, కశింకోట ఉప సర్పంచ్ నడిపిల్లి లక్ష్మి నాయుడు, దాసరి బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్లు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర నేటితో 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమని విజయనిర్మల ఆధ్వర్యంలో బీచ్ రోడ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం దగ్గర కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమానికి 12వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమని రోహిణీరామన్, 12 వార్డు అధ్యక్షులు కన్నే టి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, బూత్ కన్వీనర్లు మోహన్, వెంకట అప్పారావు, జ్యోతి ప్రకాష్, సత్యనారాయణ, వరహాల రావు, శ్రావణి, ఏటీఎం రాజు పాల్గొన్నారు

# జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్", "స్పందన"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, ఫోన్ కాల్స్ ద్వారా 17 ఫిర్యాదులు వచ్చినవి. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరింగ్ విభాగమునకు 8, పట్టణ ప్రణాళికా విభాగమునకు 4, ప్రజారోగ్యానికి 2, డిసి(రెవెన్యూ) 2, యుసిడి కు 1, మొత్తము 17 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 65 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 1, రెండవ జోనుకు 9, మూడవ జోనుకు 5, నాలుగవ జోనుకు 8, అయిదవ జోనుకు 5, ఆరవ జోనుకు 19, ఎనిమిదవ జోనుకు 11, మెయిన్ ఆఫీసునకు 7, మొత్తము 65 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా & అక్కౌంట్స్ విభాగానికి 3, రెవెన్యూకు 4, టౌన్ ప్లానింగ్ కు 25, ఇంజనీరింగ్ /హార్టికల్చర్ కు 21, యుసిడికి 12 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, డిసి(రెవెన్యూ) ఫణిరాం, డిఇఓ శ్రీనివాస రావు, సూపెరింటెండెంట్ పద్మజ, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశానికి వెన్నెముక




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** యువత దేశానికీ వెన్నెముక అని పార్వతిపురంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగురు మణి అన్నారు.అధ్వార్యంలో యువశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ప్రచారకర్త తాడి మోహన్ రావు హాజరయ్యారు.తాడి మోహన్ రావుమాట్లాడుతూ వైసీపీ పాలనలో యువత నిర్లక్ష్యం. వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగింది.ఉద్యోగాలు లేక యువత రోడ్డు న పడుతున్నారు.యువతే దేశానికి వెన్నుముక... అలాంటి యువత భవిష్యత్ కోసం జనసేన పోరాటం వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో ప్రజలు ఇబ్బడంది పడుతున్నారు. రైతులను ఆదుకోవాలని 30 కోట్లు..3 వేల మంది కౌలు రైతులకు పవన్ కల్యాణ్ ఇచ్చారు.జనసేన యువతకు ప్రాధాన్యత ఇస్తుంది.. జనసేన అధికారం లోకి వస్తే అన్ని రంగాలలో యువత రాణించేలా కృషి చేస్తుంది.శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఈ నెల 12 న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యువశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలి.ఈ కార్యక్రమం లో సీతనగరం మండల అధ్యక్షుడు పాటి శ్రీను,పార్వతీపురం నియొజికవర్గం జనసేన పార్టి నాయుకులు రాజానబాలు,బొనేల గోవిందమ్మ ,పైలా లక్ష్మి ,ఖాత విశ్వేశ్వరావు,గుంట్రేడ్డి గౌరీశంకర్,చిట్లు గణేశ్,కర్రీ మణి కంఠ,అంబటి బలరాం, వినోద్, ప్రాత పవన్ , పైల శ్రీను, పైల రాజు ,ప్రదీప్, బాలి తిరుపతి, తెర్లి లక్షణ, మాచర్ల శేఖర్, సంతు, తానా శ్రీను, గొట్టిపిల్లి దుర్గ,నవీన్,శరత్,తేజ,పవన్, చంద్ర, ప్రసాద్, కేశవరావు, ప్రదీప్ చింతాడ, కోటి, అశోక్, ప్రవీణ్ నర్సిపురం ,,క్రిష్ణ పల్లి,వెంకం పేట,పెద మరికి పంచాయతీలజనసేననాయుకులు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488